Sweken IT Solutions
WE ARE HIRING !!
POWER BI SPECIALIST
DATA ANALYST
INTERESTED CANDITATES PLEASE SEND YOUR RESUME TO MAIL: careers@sweken.com PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం, పాలకొండ పట్టణాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్: 7013785256, 9959867303

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 140 విశాఖపట్నం, 13 మార్చి 2025 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00



అధికారం ఉన్నా.. లేకున్నా..

## ప్రజలకు అండగా వైసీపీ

### పార్టీ ఆవిర్భావ వేడుకల్లో జగన్

**తాడేపల్లి (విశాఖ సమాచారమ్) :** అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. వైసీపీ ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని, ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటుందని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. పార్టీ 15వ ఆవిర్భావ వేడుకలు బుధవారం ఏపీ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వేడుకలకు హాజరైన జగన్.. వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి, పార్టీ జెండా ఆవిష్కరించి ప్రసంగించారు.

ప్రజల కష్టాల నుంచి వైఎస్సార్‌సీపీ పుట్టింది. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి పోరాడుతోంది. ప్రతిపక్షంలో కూర్చోవడం మనకు కొత్త కాదు. అధికారంలో ఉన్నవాళ్లకు ఎప్పటికప్పుడు దీటైన సమాధానమే ఇస్తున్నాం. ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటాం. జగన్ చెప్పాడంటే.. (మిగతా 2లో)

# జగన్ చుట్టూ కోటరీ..

# అందుకే బయటకు వచ్చా..

### కాకినాడ పోర్టు వ్యవహారంలో విక్రాంత్‌రెడ్డే కీలకం

### లిక్కర్ స్కామ్‌లో పాత్రధారి,సూత్రధారి కసిరెడ్డి భాస్కరరెడ్డే..

### మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు



**అమరావతి(విశాఖ సమాచారమ్) :** జగన్ చుట్టూ కోటరీ ఉందని..ఆ కోటరీ వల్లే ఆయనకు తాను దూరమైనట్లు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. జగన్ మనసులో స్థానం లేదని తెలిశాక తన మనసు విరిగిపోయిందన్నారు. అందుకే పార్టీ నుంచి వెళ్లిపోతున్నానని జగన్‌కు చెప్పినట్లు సాయిరెడ్డి పేర్కొన్నారు. కాకినాడ పోర్టు అక్రమాల కేసులో సీఐడీ విచారణ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.'కోటరీ నుంచి బయటపడితేనే జగన్‌కు భవిష్యత్తు ఉంటుంది. జగన్ చుట్టూ కొందరు నేతలు కోటరీగా ఏర్పడ్డారు. జగన్‌ను కలవాలంటే ఈ కోటరీకి లాభం చేకూర్చాలి. నాయకుడు అనేవాడు చెప్పుడు మాటలు నమ్మకూడదు' అని వ్యాఖ్యలు చేశారు.

**కర్త.. కర్మ.. క్రియ.. విక్రాంత్‌రెడ్డి..**

'కాకినాడ పోర్టులో వ్యాపారం చేశారా? లేదా? కోట్లు ఆర్జించారా? అన్న విషయం నాకు తెలియదని సీఐడీ విచారణలో చెప్పా. గతంలో సీబీఐ, ఈడీ కేసుల్లో జేడీ లక్ష్మీనారాయణ నన్ను ఏ2గా చేర్చారు. ఇప్పుడు కాకినాడ పోర్టు కేసులో కూడా ఏ2 ఉంచారు. అంతే తప్ప నేను చేసిందేమీ లేదు. ఏ2ను నాకు ఒక స్టాండర్డైజ్ చేశారు. ఈ కేసు రిజిస్టర్ అయినప్పుడు వైసీపీలోనే ఉన్నాను. అప్పుడు నాకు పూర్తి వివరాలు తెలియవు. ఈరోజు నాకు పూర్తి అవగాహన వచ్చింది. ఎవరు చేశారు? ఎలా చేశారు? అన్న విషయాలు తెలిశాయి. 'జగన్‌మోహన్‌రెడ్డిని కేసు నుంచి పక్కకు తప్పించడానికి మీరూ, విక్రాంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారా' అని అడిగారు. అవన్నీ నాకు తెలియవని చెప్పాను. నేను ఒక్కటే చెబుతున్నా, మా అల్లుడు శరత్ చంద్రారెడ్డి కంపెనీ విషయంలో నేను జోక్యం చేసుకోను. (మిగతా 2లో)

## ఇక పార్లమెంట్‌లో

# అరకు కాఫీ ఘుమఘుమలు

### స్టాల్ ఏర్పాటుకు లోక్‌సభ స్పీకర్ అనుమతి


### ఫలించిన కూటమి నేతల ప్రయత్నాలు



**ఢిల్లీ :** అంతర్జాతీయ గుర్తింపు పొందిన అరకు కాఫీ పార్లమెంట్ సభ్యులకు కూడా తన రుచిని చూపించబోతోంది. ఇప్పటికే ప్రధాని మోదీ మనకీ బాత్‌లో అరకు కాఫీ గురించి ప్రధానంగా ప్రస్తావించిన నేపథ్యంలో పార్లమెంట్‌లో అరకు కాఫీకి ప్రత్యేక స్థానం కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ కూటమి నేతలు ప్రయత్నాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో.. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు, బీజేపీ ఎంపీ సీఎం రమేష్.. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి అరకు కాఫీ ప్రాముఖ్యతను వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కాఫీ ఉత్పత్తుల్లో అరకు కాఫీకి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, ఈ విషయాన్ని ప్రధాని మోదీ సైతం మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావించినట్లు రామ్మోహన్‌నాయుడు స్పీకర్‌కు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల గిరిజన ప్రాంతమైన అరకు వ్యాలీ ఈ కాఫీ పంటకు ప్రసిద్ధి చెందింది. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలు ముగిసే వరకు అరకు కాఫీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అనుమతించాలని ఏపీకి చెందిన పార్లమెంటు సభ్యులు లోక్‌సభ స్పీకర్‌ను కోరారు. ఈ క్రమంలోనే (మిగతా 2లో)

# మాటల్లో కాదు...చేతల్లో చూపిద్దాం

### మహిళా సాధికారతపై సీఎం చంద్రబాబు వ్యాఖ్య



**అమరావతి(విశాఖ సమాచారమ్) :** తమ ప్రభుత్వంలో ఏ కార్యక్రమం చేపట్టినా మహిళలను దృష్టిలోపెట్టుకునే చేశామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతను మాటల్లో చెప్పడం కాదని.. చేతల్లో చేసి చూపించాలన్నారు. టీడీపీతోనే మహిళా సాధికారత ప్రారంభమైందని చెప్పారు. మహిళలకు ఆస్తిలో హక్కును తొలిసారి ఎన్టీఆర్ కల్పించారని గుర్తుచేశారు. 'తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి గతంలో సీఎంగా ఉన్నారు. ఇచ్చిన ఆస్తిని కూడా వెనక్కి తీసుకునేందుకు కోర్టుకు వెళ్లారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తే.. తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వలేదు. మా ప్రభుత్వ హయాంలో తొలిసారి విద్యా, ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం. దీంతో వారు బాగా చదువుకున్నారు. ప్రస్తుతం మహిళలకే ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది.ఆడబిడ్డ పుడితే రూ.5 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాం. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం. డీలిమిటేషన్ పూర్తయితే సుమారు 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారు. పసుపు, కుంకుమ కింద రూ.10 వేల చొప్పున రూ.9,689 కోట్లు ఇచ్చాం. మహిళలకు భద్రత, నమ్మకాన్ని కలిగించాం.తెలుదేశం పార్టీ.. తెలుగింటి (మిగతా 2లో)

## ఉక్కు కాంట్రాక్ట్ కార్మికుల

## సమ్మె చర్చలు అసంపూర్ణం




**ఉక్కునగరం, (విశాఖ సమాచారమ్) :**స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపుపై రీజనల్ లేబర్ కమిషనర్(ఆర్ఎల్‌సీ) మొహంతి సమక్షంలో జరిపిన చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె నోటీసుపై ఆర్ఎల్‌స ఉక్కు యాజమాన్యం, కాంట్రాక్టర్ల అసోసియేషన్, కార్మిక సంఘాల ప్రతినిధులతో సమావేశమైంది. కార్మికుల తొలగింపుపై కమిటీ వేస్తామని యాజమాన్యం ప్రతినిధులు తెలపగా పోరాటం కొనసాగిస్తామని కార్మిక సంఘాలు తేల్చి చెప్పాయి. తొలగింపు అంశాన్ని (మిగతా 2లో)

## 'స్వచ్ఛాంధ్ర'లో సత్ఫలితాలు

# వచ్చేలా కార్యాచరణ

### చిత్తశుద్ధితో పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశం



**విశాఖపట్టణం (విశాఖ సమాచారమ్) :** స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించాలని, సత్ఫలితాలు వచ్చేలా కార్యాచరణ రూపొందించు కొని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ప్రతి మూడో శనివారం చేపడుతున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల నిర్వహణపై బుధవారం ఉదయం తన ఛాంబర్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఒక్కరోజు చేసి సరిపెట్టే విధంగా కాకుండా కొనసాగింపు ఉండేలా పనులు చేపట్టాలని సూచించారు. అజెండా అంశాలకు అనుగుణంగా (మిగతా 2లో)

### తెలంగాణ రాష్ట్రానికి

# రైతులే ఆత్మ

### బడ్జెట్ ప్రారంభ సమావేశంలో గవర్నర్



**హైదరాబాద్:** తెలంగాణలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ ప్రవేశపెడుతోందన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని పేర్కొన్నారు. 'మా ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉంది. అన్నివర్గాల (మిగతా 2లో)

# మినీ ఇండియా.. మారిషస్

### భారతదేశ కుటుంబంలో ఒక అంతర్భాగం...ప్రవాస భారతీయుల సమావేశంలో ప్రధాని మోదీ

**పోర్ట్ లూయిస్:** భారత్‌కు, గ్లోబల్ సౌత్‌కు మధ్య మారిషస్ ఒక వంతెన అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మారిషస్ కేవలం భాగస్వామ్య దేశం మాత్రమే కాదని, భారతదేశ కుటుంబంలో ఒక అంతర్భాగమని చెప్పారు. మారిషస్ అంటే 'మినీ ఇండియా' అని అభివర్ణించారు. ఆయన మంగళవారం మారిషస్ రాజధాని పోర్ట్ లూయిస్‌లో ప్రవాస భారతీయులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మారిషస్ ప్రధాని డాక్టర్ నవీన్‌చంద్ర రామ్‌గూలమ్, వీణా దంపతులు, మంత్రి వర్గ సభ్యులు సైతం పాల్గొన్నారు.భారత్, మారిషస్ మధ్య బలమైన చారిత్రక సంబంధాలు ఉన్నాయని మోదీ గుర్తుచేశారు.ఓవర్సీస్ సిటిజెన్ ఆఫ్ ఇండియా(ఓసీఐ) కార్డులను రామ్‌గూలమ్ దంపతులకు మోదీ అందజేశారు. మారిషస్‌లోని ఏడో తరం భారతీయులకు కూడా ఈ కార్డులు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.

**భారత్-మారిషస్ మధ్య కీలక ఒప్పందాలు..**

ప్రధాని మోదీ మారిషస్ పర్యటన బిజీబిజీగా కొనసాగుతోంది. మారిషస్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. మారిషస్ ప్రధాని నవీన్ చంద్ర రామ్ గులామ్‌తో కలిసి ఒప్పందాలపై సంతకాలు చేశారు. రెండు దేశాల మధ్య 8



ప్రధానాంశాలపై ఒప్పందం కుదరింది. ఆర్థిక నేరాలను అరికట్టడంపై ఇరుదేశాల మధ్య ప్రధానంగా ఒప్పందం కుదిరింది. రక్షణ రంగంలో కూడా ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది.విధాన షరతులతో కూడిన సహాయం కంటే పరస్పర గౌరవం, స్థిరత్వం, సామర్థ్య నిర్మాణంపై దృష్టి పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, కనెక్టివిటీ ప్రాజెక్టులకు మద్దతు ఇస్తూ, బలమైన భాగస్వామిగా భారతదేశ ఉంటుందని ప్రధానమంత్రి మోదీ అన్నారు. మారిషస్‌కు అన్ని రంగాల్లో (మిగతా 2లో)

## యువత పోరు పేరిట

# వైసీపీ ఆందోళన

### ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్




**విజయవాడ(విశాఖ సమాచారమ్):** యువత పోరు పేరుతో వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఆందోళన బాట పట్టింది. కలెక్టరేట్‌లను ముట్టడించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటోందని పార్టీ నేతలు విమర్శించారు. విజయవాడలో వైసీపీ నేతలు జోగి రమేష్, వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, (మిగతా 2లో)

## పేదల గృహ నిర్మాణాల కోసం

# అదనపు ఆర్థిక సాయం

## - కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.



**విశాఖపట్నం (విశాఖ సమాచారమ్):** జిల్లాలో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి గృహ నిర్మాణాలకు అదనపు ఆర్థిక సహాయం వివరాలు తెలిపేందుకు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ పిఎంఎవై లో ఇల్లు మంజూరై ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న గృహాలకు అదనంగా ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, పివిటిజి లకు గృహాలు మంజూరై ఇంకను వివిధ దశల్లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందించేందుకు అనుమతిస్తూ జిఓఆర్ టి నంబర్ 9 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంలో భాగంగా 2029 నాటికి 'అందరికీ ఇళ్లు' నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా అసంపూర్తి నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఇళ్లు మంజూరై ఇంకనూ వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న ప్రస్తుత యూనిట్ విలువ 1.80 లక్షల రూపాయలకు అదనంగా ఎస్సీలకు 50 వేలు, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, పివిటీజీలకు లక్ష రూపాయలు చొప్పున అదనపు సాయం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పి.ఎం.ఎ.వై అర్బన్, గ్రామీణ క్రింద ఒకటి, రెండు ఆప్షన్ లో 24696 గృహాలు నిర్మాణంలో ఉన్నాయని, వీటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి 8619 మంది లబ్ధిదారులకు 43.40 కోట్ల రూపాయల అదనపు సాయం అందుతుందన్నారు. నిర్మాణం పూర్తి చేసుకునే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారని చెప్పారు. జిల్లాలో మే నెలాఖరు నాటికి 7,750 గృహాలు పూర్తి చేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ గృహ నిర్మాణ లబ్ధిదారులు యొక్క ఇంటి నిర్మాణ దశలను గుర్తించి అదనపు సాయం మంజూరు జరుగుతుందన్నారు. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ధి సదవకాశాన్ని వినియోగించుకొని సొంతింటి కల సాకారం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని గృహ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేందుకు విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ కోరారు. ఈ పత్రికా సమావేశంలో హౌసింగ్ పి.డి సిహెచ్.సత్తిబాబు పాల్గొన్నారు.

## త్రిభాషా సూత్రానికి ఎంపీ సుధామూర్తి మద్దతు

**ఢిల్లీ:** జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు-కేంద్ర ప్రభుత్వాల మధ్య తీవ్ర వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనూ దీనిపై ఎంపీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో రాజ్యసభ ఎంపీ, ప్రముఖ వితరణశీలి సుధామూర్తి దీనిపై మాట్లాడుతూ త్రిభాషా సూత్రానికి మద్దతు పలికారు. ఎక్కువ భాషలు నేర్చుకోవడం పిల్లలకే మంచిదన్నారు.'ఒక వ్యక్తి అనేక భాషలు నేర్చుకోవాలని సూచిస్తాను. నాకు 7-8 భాషలు వచ్చు. నేర్చుకోవడాన్ని నేను చాలా ఇష్టపడతా. పిల్లలు కూడా దీని వల్ల మంచి ప్రయోజనాలు పొందుతారు" అని సుధామూర్తి అభిప్రాయం వ్యక్తం చేశారు. హిందీ వివాదం వేళ ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.త్రిభాషా సూత్రం అమలుపై ప్రతిపక్షాలు, ముఖ్యంగా డీఎంకే పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవల కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం దీనిపై మాట్లాడుతూ.. "ద్విభాషా పద్ధతిపై తమిళనాడు చాలా స్పష్టంగా ఉంది. ప్రపంచ శాస్త్ర, సాంకేతికత, వాణిజ్య విధానాలతో అనుసంధానం కోసం ఆంగ్లం నేర్చుకోవాలి. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవడం కోసం తమిళం ఉండాలి. ఒకవేళ మూడో భాషను నేర్చుకోవాలంటే అది విద్యార్థుల అభీష్టానికి వదిలేయాలి. అంతేగానీ.. తప్పనిసరి అంటూ బలవంతంగా రుద్దకూడదు. కేంద్రం చర్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం'అని అన్నారు.అయితే, ప్రతిపక్షాల ఆరోపణలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తిప్పికొట్టారు విద్యార్థులు చదువుకునే హక్కును హరించేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. విద్యా విధానాల అమలు విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని హితవు పలికారు.

## యువత పోరు పేరిట వైసీపీ ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

దేవినేని అవినాష్, మేయర్ భాగ్యలక్ష్మి, పోతున మహేష్, గౌతమ్ రెడ్డి వైసీపీ నేతలు కలెక్టరేట్ ముట్టడికి వచ్చారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. అయితే బారికేడ్స్ తోసుకుని మరీ వైసీపీ నేతలు కలెక్టరేట్‌లోకి వచ్చారు. డౌన్ డౌన్ చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు వైసీపీ నేతలకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. కలెక్టరేట్ మూడు గేట్లను కూడా ఫ్యాన్ పార్టీ నేతలు ముట్టడించారు. చివరకు పోలీసులను తోసుకొని కలెక్టరేట్లోకి ప్రవేశించిన నేతలు.. కలెక్టర్ లేకపోవడంతో డీఆర్ఓకు వినతి పత్రం అందజేశారు.అనంతరం వైసీపీ నేతలు వెల్లంపల్లి శ్రీనివాస్, జోగి రమేష్ మీడియాతో మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పేద విద్యార్థుల ఆవేదనను కూటమి నాయకుల దృష్టికి తీసుకువచ్చే విధంగా చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఒక ఉద్యమం లాగా విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలకు ముట్టడిస్తున్నామన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వాలని.. కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విద్యార్థులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. ఉచిత ఫ్రీ మెడికల్ కాలేజీలను జగన్ మోహన్ రెడ్డి అందించడానికి శ్రీకారం చుడితే, మెడికల్ సీట్లను అమ్ముకునే కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.

తమ పిల్లలకు ఫీజులు కట్టడం లేదని, హాల్ టికెట్స్ ఇవ్వటం లేదని, ఎగ్జామ్స్ రాయనివ్వడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. వైసీపీ నేతలు అందరం కలిపి ప్రతి జిల్లాలో కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లి వినతి పత్రాలు అందిస్తున్నామని వైసీపీ నేతలు పేర్కొన్నారు.

## ఉక్కు కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె చర్చలు అసంపూర్ణం

**(మొదటి పేజీ తరువాయి)**

కార్మిక సంఘాలు ప్రస్తావించగా, కంపెనీ పరిస్థితుల దృష్ట్యా సిబ్బంది తగ్గింపు చేపట్టామని యాజమాన్యం తెలిపింది. సుదీర్ఘంగా జరిగిన చర్చల్లో ఇటీవల బయోమెట్రిక్ నుంచి తొలగించిన 248 కాంట్రాక్ట్ కార్మికులను పునరుద్ధరించాలని యాజమాన్యానికి ఆర్ఎల్‌సీ సూచించారు. పర్మినెంట్ కార్మికుల వలే కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు నచ్చినట్లు చేయకూడదన్నారు. దీనిపై కమిటీ ఏర్పాటు చేస్తామని యాజమాన్యం ప్రతినిధులు తెలిపారు. కార్మికుల తొలగింపు పూర్తి నిలుపుదలపై యాజమాన్యం హామీ ఇవ్వకపోవడంతో తమ పోరాటం కొనసాగుతుందని కార్మిక సంఘాల నాయకులు ఆర్ఎల్‌సీకు రాతపూర్వకంగా తెలిపారు. సమావేశంలో యాజమాన్యం తరఫున జీఎం ఎం.మధుసూదనరావు, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఉక్కు పరిశ్రమలో

## స్థిరమైన అభివృద్ధికి ప్రణాళికలు

**ఢిల్లీ :** ముడి ఉక్కు ఉత్పత్తిలో ప్రపంచంలో భారతదేశం రెండవ అతిపెద్ద దేశంగా అవతరించడం ఆనందంగా ఉందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో బుధవారం నిర్వహించిన నూతన స్టీల్ సెక్టార్‌లో పరిశోధన మరియు అభివృద్ధి, స్టీల్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ మిషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఆర్టీఎంఐ) వెబ్-పోర్టల్‌లో స్టీల్ కొల్లాబ్ ప్లాట్ ఫారమ్‌ను కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ స్టీల్ పరిశ్రమ రంగంలో సాధించిన అభివృద్ధి గురించి చర్చించడం ఆనందంగా ఉందని అన్నారు. నూతన స్టీల్ సెక్టార్‌లో పరిశోధన మరియు అభివృద్ధి, స్టీల్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ మిషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఆర్టీఎంఐ) వెబ్-పోర్టల్‌లో స్టీల్ కొల్లాబ్ ప్లాట్ ఫారమ్‌ను విజయవంతంగా ప్రారంభించడం ద్వారా ఉక్కు తయారీలో నూతన ఆవిష్కరణలు, స్థిరత్వం, సాంకేతిక పురోగతిని ప్రోత్సహించడానికి ప్రధాన మోదీ నాయకత్వంలో బలమైన పునాదిని వేశామని పేర్కొన్నారు. 2020-21 ఆర్థిక సంవత్సరం నుంచి ఉక్కు డిమాండ్ వృద్ధిని అధిగమించిందని, ఇది ఆర్థిక అభివృద్ధిలో కీలకమని పేర్కొన్నారు.స్టీల్ రంగ వృద్ధిలో స్థిరత్వాన్ని సాధించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కింద ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలు ఈ రంగం అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. ఎస్ఆర్టీఎంఐ వెబ్ సైట్ ద్వారా ఆసక్తిగల వాటాదారులను, ఈ రంగం అభివృద్ధికి సహకరించడానికి ఆహ్వానిస్తున్నట్టు, నూతనంగా ప్రారంభించిన మూడు ఆర్ అండ్ డి పథకాలు స్టీల్ రంగ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయన్నారు. పరిశ్రమ నాయకులు, విద్యా నిపుణులు, టెక్నాలజీ ప్రొవైడర్లు, స్టార్టప్‌లు వంటి వాటాదారులంతా ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని స్టీల్ పరిశ్రమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టీల్, విద్యారంగం ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆత్మాహుతి జాకెట్లతో..

## ప్రయాణికుల చెంతనే మిలిటెంట్లు



**ఇస్లామాబాద్ :** జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను బెలూచ్ వేర్పాటువాదుల నుంచి విడిపించే ఆపరేషన్ పాక్ దళాలకు జటిలంగా మారింది. మిలిటెంట్లు ఆత్మాహుతి దాడులకు సిద్ధమై బాంబులను శరీరాలకు అమర్చుకొని ప్రయాణికుల వద్దకు చేరడం భద్రతా దళాలకు సవాలుగా మారింది. అమాయక ప్రయాణికులను వారు మానవ కవచాలుగా మార్చుకొన్నట్లు పాక్ భద్రతా దళాలు చెబుతున్నాయి. తమ డిమాండ్ల నెరవేర్చేందుకు 48 గంటలపాటు సమయం ఇచ్చారు. ఇప్పటికే మిలిటెంట్లు అక్కడ రైల్వే పట్టాలను పూర్తిగా పేల్చేశారు. ముందు వైమానిక దాడులు ఆపేయాలని బలోచ్ మిలిటెంట్లు తాజాగా హెచ్చరికలు జారీ చేశారు. లేకపోతే తమ వద్ద ఉన్న బందీల ప్రాణాలు తీస్తామని హెచ్చరించారు. ఇప్పటికే మాజీద్ బ్రిగేడ్, ఎస్టీవోఎస్, ఫతేస్క్వాడ్, జైరాబ్ యూనిట్లకు చెందిన ఫైటర్లు సైనిక దళాలను ప్రతిఘటించే పనిలో నిమగ్నమైనట్లు పేర్కొన్నారు. ఎటువంటి సైనిక చర్య చేపట్టినా.. వినాశకర పరిణామాలు ఉంటాయని పేర్కొన్నారు. బందీల్లో పాక్ ఆర్మీ కెప్టెన్ ర్యాంక్ అధికారి ఒకరు ఉన్నట్లు తెలుస్తోంది. అతడితోపాటు కొందరు పారామిలటరీ సిబ్బంది కూడా ఉన్నట్లు సమాచారం. ఇక బందీలు మొత్తం రైల్లోనే ఉన్నారా..? అనేది కూడా అనుమానాస్పదంగా మారింది. కొందరు బందీలను మిలిటెంట్లు సమీపంలోని పర్వతాల్లోకి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో భద్రతా దళాలు ఆ దిశగా కూడా వేట మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. బందీల్లో పాక్ భద్రతాదళ సిబ్బంది, పంజాబ్ వాసులనే బలోచ్ మిలిటెంట్లు లక్ష్యంగా చేసుకొన్నట్లు తెలుస్తోంది.

## శబరిమల ఆలయ దర్శన మార్గంలో మార్పు

**తిరువనంతపురం:** శబరిమల అయ్యప్ప ఆలయంలోని సన్నిధానంలో 18 పవిత్ర మెట్లను అధిరోహించిన వెంటనే భక్తులు నేరుగా స్వామి దర్శనం అయ్యేలా మార్పులు చేయాలని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) నిర్ణయించింది. ఈ మార్పును ఈ నెల 15 నుంచి 12 రోజుల పాటు విష్ణు పూజ జరిగే రోజుల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని టీడీబీ అధ్యక్షుడు పి.ఎస్.ప్రశాంత్ వెల్లడించారు. ఇది విజయవంతమైతే తదుపరి మండల మకరవిళక్కు సీజన్‌లోనూ దీన్ని కొనసాగిస్తామని తెలిపారు. మెట్లను ఎక్కిన వెంటనే ప్రస్తుతం భక్తులను ఒక వంతెన మీదికి మళ్లిస్తున్నామని అక్కడ వారు కొంత సమయం క్యూలో వేచి ఉండి అనంతరం స్వామి దర్శనం కోసం మరోవైపునకు వెళుతున్నారని ప్రశాంత్ చెప్పారు. ఈ పద్ధతిలో భక్తులకు కేవలం ఐదు సెకన్ల వరకే దర్శనభాగ్యం దక్కుతోందన్నారు.

# మినీ ఇండియా.. మారిషస్

(మొదటి పేజీ తరువాయి)

భారత్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు మోదీ. రక్షణ రంగమైనా, విద్యా రంగమైనా భారత్ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. రెండు దేశాల మధ్య తరతరాల నుంచి సంబంధాలు ఉన్నాయని గుర్తు చేశారు.మారిషస్‌లో సివిల్ సర్వీస్ కళాశాల, ఏరియా హెల్త్ సెంటర్ ప్రాజెక్టులు మారిషస్ పరిపాలనా, ఆరోగ్య సంరక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి, దీర్ఘకాలిక అభివృద్ధి, సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలను ప్రతిబింబించాయి. భారతదేశం నుండి గ్రాంట్ రూపంలో సాయం అందించాలని నిర్ణయించారు. ఇది మారిషస్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని భావిస్తున్నారు. మారిషస్ కేవలం ఒక భాగస్వామ్య దేశం మాత్రమే కాదని, మారిషస్ ఒక కుటుంబం అని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశ సముద్ర దృక్పథంలో మారిషస్ కేంద్రంగా ఉంది. మారిషస్ అభివృద్ధి చెందినప్పుడు, భారతదేశం ముందుగా జరుపుకుంటుంది. భారతదేశం బలమైన భాగస్వామిగా అనేక దేశాలకు సహాయం చేసిన దేశం మారిషస్ అని ప్రధాని మోదీ అన్నారు.

## అధికారం ఉన్నా లేకున్నా..ప్రజలకు అండగా వైసీపీ

(మొదటి పేజీ తరువాయి)

చేస్తాడంతే అనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిరది. ఇవాళ ప్రజల్లోకి ధైర్యంగా కాలర్ ఎగరేసుకుని వెళ్లగలిగే స్థితిలో కార్యకర్తలు ఉన్నారు. వైసీపీ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుంది. 3-4 ఏళ్ల తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే అని అన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ వేడుకల్లో పార్టీ ముఖ్యనేతలంతా పాల్గొన్నారు.

## జగన్ చుట్టూ కోటరీ..అందుకే బయటకు వచ్చా..

(మొదటి పేజీ తరువాయి)

ఎవరికీ ఉద్యోగం కూడా ఇవ్వమని అడగను. నాకు కుటుంబ బంధాలే ముఖ్యం. జగన్ మోహన్‌రెడ్డి ప్రమేయ ఉందా? అని అడిగారు. నాకు తెలిసినంత వరకూ కేవీరావు, శరత్ చంద్రారెడ్డికి డీల్ చేసింది.. కర్త కర్మ క్రియ విక్రాంత్‌రెడ్డేనని చెప్పాను. అవసరమైతే పిలుస్తామని అన్నారు. ఈ కేసు ఇక్కడితో ఆగినా, ఆగకపోయినా నాకు వచ్చే నష్టం లేదు. నేను కేవీరావుతో మాట్లాడినట్లు నిరూపించండి. నేను ఎవరి దగ్గరా ప్రతిఫలం ఆశించలేదు'

**లిక్కర్ స్కామ్‌లో పాత్రధారి, సూత్రధారి రెండూ ఆయనే..**

లిక్కర్ కుంభకోణంపై మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ లిక్కర్ స్కామ్‌లో సూత్రధారి, పాత్రధారి రెండూ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డే అని కుండబద్దలు కొట్టారు. దీని గురించి మరిన్ని వివరాలు సమయం వచ్చినప్పుడు బయటపెడతా అని హాట్ కామెంట్స్ చేశారు.

## ఇక పార్లమెంట్‌లో అరకు కాపీ ఘుమఘుమలు

**(మొదటి పేజీ తరువాయి)**

పార్లమెంటు ప్రాంగణంలో శాశ్వతంగా అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేయడానికి కూడా అనుమతులు ఇవ్వాలని స్పీకర్‌ను కోరారు. అరకు కాఫీ ప్రత్యేకతకు మంచి ఆదరణ లభిస్తుందని, దీర్ఘకాలిక మార్కెట్ అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. ఈ కాఫీ ఉత్పత్తి ద్వారా స్థానిక రైతులకు కూడా లాభాలు చేకూరుతాయని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు.ఇక.. ప్రస్తుత సమావేశాలు ముగిసే వరకు అరకు కాఫీ ప్రచార కార్యక్రమం నిర్వహణకు అనుమతిస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. పర్మినెంట్ స్టాల్ ఏర్పాటు విషయాన్ని పరిశీలించి త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. పార్లమెంట్‌లో అరకు కాఫీ స్టాల్ పెడితే.. దానికి మరింత గుర్తింపు లభిస్తుందని, దేశవ్యాప్తంగా కాఫీ ప్రేమికుల్లో అరకు కాఫీకి ప్రత్యేక స్థానం ఏర్పడుతుందని ఏపీ ఎంపీలు అభిప్రాయపడ్డారు.

## మాటల్లో కాదు...చేతల్లో చూపిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

ఆడపడుచుల పార్టీ. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. డ్వాక్రాలో మహిళలు రూపాయి పొదుపు చేస్తే నేనూ రూపాయి ఇచ్చాను. డ్వాక్రా సంఘాల మద్దతుతో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తాం. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారు. భూమి అంటే సెంటిమెంట్.. ఎవరూ ఇవ్వడానికి ఇష్టపడరు. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. అమరావతి బతికి ఉందంటే కారణం మహిళలు చూపించిన చొరవే. " అని చంద్రబాబు తెలిపారు.

## 'స్వచ్ఛాంధ్ర'లో సత్ఫలితాలు వచ్చేలా కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

క్షేత్ర స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని, మెగా క్లీనింగ్ డ్రైవ్ పెట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉందామని పిలుపునిచ్చారు.స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయు తంగా వ్యవహరించాలని, అంకితభావం ప్రదర్శించాలని చెప్పారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ,ప్రయివేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, దేవాలయాలు, చర్చిలు, మసీదులు, పార్కులు, బస్, రైల్వే స్టేషన్లు, వసతి గృహాలు, ఆసుపత్రులు తదితర ప్రాంతాల్లో ఈ నెల మూడో శనివారం స్వచ్ఛందంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని ఆయా విభాగాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో అత్యంత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. ఆసుపత్రులు, విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాలు, పారిశ్రామిక ప్రాంతాలు, ఆసుపత్రుల్లో చేపట్టే కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో, కార్యాలయాల పరిధిలో చేపట్టిన పనులకు సంబంధించి ఫోటోలు, ఇతర నివేదికలు సీపీవో ద్వారా నివేదించాలని సూచించారు. కార్యక్రమ నిర్వహణకు సీపీవో నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, ఏమైనా సందేహాలు ఉంటే ఆయన్ని సంప్రదించాలని చెప్పారు. టెర్రాస్ గార్డెనింగ్, తడిపొడి చెత్త నిర్వహణ, పబ్లిక్ టాయిలెట్ల వినియోగం, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై సచివాలయ సిబ్బంది ద్వారా ప్రజల్లో విరివిగా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అధికారులు ముందుగానే ప్రణాళికలు రూపొందించుకొని స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి విజయవంతంగా నిర్వహించాలని, అందరినీ భాగస్వామ్యం చేసుకొని ముందుకు సాగాలని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్రానికి రైతులే ఆత్మ

(మొదటి పేజీ తరువాయి)

అభ్యున్నతే లక్ష్యం. రైతులు, మహిళలు,యువతకు అన్నివిధాలా సహకారం అందిస్తాం. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నాం. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నాం. అభివృద్ధి, ప్రగతి వైపు తెలంగాణ అడుగులు వేస్తోంది. రాష్ట్రానికి రైతులే ఆత్మ.. వారి అభివృద్ధికి కృషి చేస్తున్నాం. ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు. రాష్ట్ర అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది. దేశంలో అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ. అన్నదాతలకు రుణమాఫీ చేశాం.. ఇదే మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. 23.35 లక్షల మంది కర్షకులకు ప్రయోజనం కల్పించాం. రైతు భరోసా కింద ఎకరానికి రూ.12 వేల చొప్పున వారికి అందిస్తున్నాం. రైతు నేస్తం అమలు చేస్తున్నాం. వరి పంటకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నాం. అన్నదాతల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశాం. మహాలక్ష్మి పథకం గేమ్‌ఛేంజర్‌గా మారింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నాం.మహిళలకు 149.63 కోట్ల ఉచిత బస్సు ట్రిప్పులను కల్పించాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.5005.95 కోట్లు ఆదా అయింది. ఇందిరా మహిళాశక్తి మిషన్ పాలసీ ద్వారా రూ.లక్ష కోట్ల ఆర్థిక సహాయం చేయడమే లక్ష్యం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత లభిస్తోంది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అగ్రశ్రేణి శిక్షణ అందుతోంది. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెచ్చాం. గతేడాది 55 వేల మందిగా పైగా యువత ప్రభుత్వోద్యోగాలు పొందారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించాం. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నాం." అని గవర్నర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ గురువారానికి వాయిదా పడింది.

## తారు రోడ్డు పనులు ప్రారంభం



జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- గడుతూరు పంచాయితీ రాళ్లపుట్టుసెంటర్ నుండి గుంజ్జికొండ వరకు 75 లక్షలు తారు రోడ్డు పనులును సర్పంచ్ కొండపల్లి అప్పలమ్మ,మాజీ ఎంపీపీ కొర్ర పద్మ,వైస్ సర్పంచ్ కోమటి చిన్నయ్య, వార్డు సభ్యులు కూడా కోటేశ్వరరావు, మాజీ వై సర్పంచ్ జవ్వది వెంకటరావు,పిసా కమిటీ కుమ్మరి చంద్రపతి, సొమెలి రాంబాబు, టీడీపి నాయకులు కొండపల్లి సింహ చలం గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోడిపందాలు ఆడుతున్న నలుగురి అరెస్ట్



రావికమతం, (విశాఖ సమాచారమ్):- బుధవారం సాయంత్రం 04:40 గంటల కు ఎస్‌బికి వచ్చిన సమాచారం మేరకు రోలుగుంట మండలం కుసర్లపూడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దింటమ్మ అమ్మవారి పండగ మహోత్సవం సందర్భంగా గ్రామం చివర తూర్పు భాగాన ఉన్న పామ్ ఆయిల్ తోటలో కోడిపందాలు జరుగుతున్నాయి అన్న పక్క సమాచారం మేరకు రోలుగుంట ఎస్సై సిబ్బందితో వచ్చి రైడ్ చేయగా 05 మంది 04 కోడిపుంజులు,1520/- రూపాయల డబ్బులు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తీసుకుని వచ్చే కేసు నమోదు చేశారు.

## యుద్ధప్రాతిపదికన 15 రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చేనాటికి రద్దీ నియంత్రణకు అనుసంధాన రహదారుల నిర్మాణం తప్పనిసరి. నగరం నుంచి రాక పోకలకు ప్రస్తుత రహదారి కాకుండా ఇతర మార్గాల్లో ద్వారా శివారు ప్రాంతాల్లో జాతీయ రహదారిని కలిపేలా విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) ప్రణాళిక రూపొందించింది.

విశాఖ, విజయనగరం జిల్లాల్లో మొదట 23 రోడ్లను ప్రతిపాదించగా... 15 రోడ్లు అత్యవసరంగా చేపట్టేలా నిర్ణయించారు. ఈ నేపథ్యంలో వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ ఆధ్వర్యంలో కమిషనర్ విశ్వనాథన్, సంయుక్త కమిషనర్ రమేష్, సీఈ వినయ్‌కుమార్, సీయూపీ శిల్ప, ఎస్‌ఈలు భవానీశంకర్, బలరామరాజుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించింది. ప్రతిపాదిత మార్గాల్లో ఎంత భూసేకరణ చేయాలి, ఏమేరకు విస్తరించాలి, ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కారంపై చర్చించారు.

అడవివరం నుంచి గండిగుండం మీదుగా జాతీయ రహదారిని కలిపేలా 200 అడుగులతో విస్తరించనున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి రోడ్డు అభివృద్ధి ప్రణాళిక (ఆర్‌డీపీ) పూర్తయింది. అత్యంత రద్దీగా మారిన ఆనందపురం కూడలిలో నిత్యం ట్రాఫిక్ ఇక్కట్లు ఎక్కువవుతున్నాయి. ఇక్కడ ప్రత్యామ్నాయ మార్గాలపై అధికారులు చర్చించారు. పైనుంచి ప్రత్యామ్నాయ వంతెన... లేకుంటే మరో వలయమార్గం నిర్మించాలని భావిస్తున్నారు. భీమిలి మండలం కొత్తవలస కొండ సమీపం నుంచి నుంచి వెళ్లేలా ఒక రోడ్డు ప్రతిపాదించగా దానిపై చర్చిస్తున్నారు.

### లారీ డ్రైవర్లను బెదిరించి
## నగదు, ఫోన్లు చోరీ

గాజువాక, (విశాఖ సమాచారమ్):- గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో గంగవరం పోర్టు రోడ్‌లో బుధవారం తెల్లవారుజామున ఇద్దరు లారీ డ్రైవర్లను గుర్తుతెలియని వ్యక్తులు బెదిరించారు. వారి వద్ద నుంచి ఐదు వేల నగదు, రెండు సెల్ ఫోన్లను తీసుకుని పరారయ్యారు. అడ్డుకునే ప్రయత్నంలో లారీ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. గాజువాక క్రైమ్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జాబ్ మేళా వాయిదా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మరియు సొసైటీ ఫర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైజ్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ వారి ద్వారా 14న గవర్నమెంటు డిగ్రీ కాలేజీ, చోడవరం నందు జరగవలసిన జాబ్ మేళా ను వాయిదా వేయడమైనదని, తదుపరి తేదీని త్వరలో తెలియజేయడం జరుగుతుందని మైనారిటీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు షంసున్నీసా బేగమ్ తెలియజేసారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్లు పంపిణీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- నగరంలోని డాబా గార్డెన్‌లో ఉన్న జర్నలిస్ట్ ఫోరం ప్రెస్ క్లబ్లో విశ్వ చిత్రకళ ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు.

ప్రతి సంవత్సరం 10వ తరగతి పరీక్ష రాయాలనుకునే ఇద్దరు విద్యార్థులకు మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఫౌండేషన్ తరపున పరీక్ష కిట్లు పంపిణీ చేస్తున్నట్లు విశ్వ చిత్రకళ తెలుగు పత్రిక ఎడిటర్ వి.ఎస్. జగన్ మోహన్ తెలిపారు. ముఖ్య అతిథిగా విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ కె. రాంబాబు హాజరయ్యారు. డీటిసి ఇన్‌చార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రావు, ఆర్టీఓ బుచ్చి బాబు, నేషనల్ అలయన్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ సీనియర్ జర్నలిస్ట్ గంటాల శ్రీను బాబు, సామాజిక కార్యకర్త, నగర దాత కమల్ బైద్ బాబు, ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ నాగరాజు పట్నాయక్ హాజరయ్యారు. కమల్ జీ మాట్లాడుతూ విశాఖపట్నం కళా వేదిక ద్వారా ఇప్పటికే చాలా మంది పిల్లలు అవార్డులు పొందారని గుర్తు చేశారు. కొంతమంది పిల్లలు మలేషియా స్కేటింగ్ పోటీలలో పాల్గొనబోతున్నారని , వారి ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉండటంతో, మేము ఇద్దరు పిల్లలకు ఒక్కొక్కరికి రూ. 25,000 ఆర్థిక సహాయం అందించామని తెలిపారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన నెం. WAT-TRD-107-24-25, తేదీ. 10.03.2025

పని పేరు మరియు ప్రదేశం: విజిబిలిటీ మరియు ట్రైన్ ఆపరేషన్ మెరుగుపరచుటకు వాల్తేరు డివిజన్‌లో రిట్రో రిఫ్లెక్టివ్ నెంబరు ప్లేట్లు మరియు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయుట.

టెండరు విలువ: ₹ 1,99,07,075.50, బయానా: ₹ 2,49,500/-. పని పూర్తి చేయు కాలం: 11 నెలలు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 02.04.2025న 1500 గంటలకు.

టెండరు డాక్యుమెంట్లు & పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-1079/P/24-25


## రాష్ట్ర పండుగగా అనకాపల్లి నూకాంబికా అమ్మవారి జాతర

### ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం ఈ ఏడాది కొత్త అమావాస్య జాతర రాష్ట్ర పండగ గా జరుపనున్నట్టు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆలయంలో జీవో కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి పంచలోహ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు, గుడి ఆవరణలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ ఉపకమిషనర్, ఆలయ ఈవో, ఎన్ సుజాత, పండగ ప్రత్యేక అధికారి కె శోభారాణి, కూటమి పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ సెక్యూరిటీ రంగంలో నిపుణులుగా యువత మారాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- యువతరం సైబర్ నేరాలను నియంత్రించే నిపుణులుగా తయారు కావాలని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రతా బగ్చి అన్నారు. బుధవారం సాయంత్రం ఏ.యూ ఇంజనీరింగ్ కళాశాల వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఏయూ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం మరియు నాస్కామ్ సెంటర్ ఆఫ్ ఎక్సైలెన్స్ సంయుక్తంగా నిర్వహించిన ఐదు రోజుల బూట్ క్యాంప్ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సహకారంతో నిర్వహిస్తున్న ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ (ఐ ఎస్ ఈ ఏ) ప్రాజెక్ట్ - 3 లో భాగంగా ఐదు రోజుల బూట్ క్యాంపును సైబర్ సెక్యూరిటీ, ప్రైవసీ, క్రిప్టోగ్రఫీ వెబ్ అప్లికేషన్ పెనట్రేషన్ టెస్టింగ్ అంశంపై నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రశ్నించడం మొదలు పెడితేనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట పడుతుందని చెప్పారు. సైబర్ దాడులు, సైబర్ నేరాలు అనేక దేశాలను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న విధానాన్ని వివరించారు. వ్యవస్థలో లోపాలను తమకు అనుకూలంగా మార్చుకొని సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్న విధానాన్ని వివరించారు. యువత సైబర్ సెక్యూరిటీ రంగంలో నిష్ణాతులుగా మారడానికి అవసరమైన కోర్సులను చేయాలని, తమ సామర్థ్యాలను నిరంతరం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. వివిధ రూపాలలో జరుగుతున్న సైబర్ నేరాలను, వాటికి గల కారణాలు నివారించడానికి అనుసరించాల్సిన పద్ధతులను విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా మహిళలను, విద్యార్థినులను సైతం టార్గెట్ చేస్తున్నారని వీరు మరింత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

ఏయు ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ తరగతి గదిలో నేర్చుకున్న దానికి భిన్నంగా బూట్ క్యాంపులో నైపుణ్యాలు వృద్ధి చెందుతాయని చెప్పారు. పోలీస్ శాఖ నేడు అనేక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటోందని అన్నారు.

సదస్సు సమన్వయకర్త ఆచార్య వి. వల్లి కుమారి మాట్లాడుతూ ఐదు రోజుల బూట్ క్యాంపుకు 56 మంది పాల్గొన్నారని, వీరికి నాలుగు అంశాలపై సమస్యలను ఇచ్చి పరిష్కరించే విధంగా వారిని సన్నద్ధం చేశామని చెప్పారు. అత్యున్నత నైపుణ్యాలు కలిగిన సైబర్ సెక్యూరిటీ నిపుణులుగా తయారు చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని చెప్పారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి. శశిభూషణరావు మాట్లాడుతూ సైబర్ నిపుణులను తయారు చేయడం, విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ పై శిక్షణ అందించడం, ప్రజల్లో అవగాహన కలిగించడం ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఆచార్య కె.వెంకటరావు మాట్లాడుతూ సైబర్ సవాళ్లకు ప్రతి వ్యక్తి సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు.

కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగ ఆచార్యులు ఆచార్య ఎం.శశి, ఆచార్య జి.లావణ్య దేవి తదితరులు ప్రసంగించారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సహాయం

### జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- జిల్లాలో అసంపూర్తిగా ఉన్నఇళ్ల నిర్మాణం పూర్తి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. అదనపు ఆర్థిక సహాయం వినియోగించుకొని ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద ఎస్సీ, బీసీ, ఎస్టీ, పివిటిజి లబ్దిదారులకు గృహాలు మంజూరై వివిధ దశల్లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నలబ్దిదారులకు ఈ అదనపు ఆర్థిక సహాయం అందజేయబడుతుందని తెలియజేసారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంలో భాగంగా 2029 నాటికి 'అందరికీ ఇళ్లు' నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇళ్ల నిర్మాణం పూర్తి చేయుటకు ప్రస్తుత యూనిట్ విలువ 1.80 లక్షల రూపాయలకు అదనంగా ఎస్సీ, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, పివి టీజీలకు లక్ష రూపాయలు చొప్పున అదనపు మొత్తాన్ని ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో ప్రస్తుతం 17,749 గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని, వీటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి 13,548 మంది లబ్దిదారులకు 70.04 కోట్ల రూపాయలు అదనపుఆర్థిక సహాయం అందచేస్తారని చెప్పారు. జిల్లాలో మే నెలాఖరు నాటికి 13,687 గృహాలు పూర్తి చేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ది సదవకాశాన్ని వినియోగించుకొని సొంతింటి కల సాకారం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# విద్య, ఉద్యోగ సమాచారం

## టీహెచ్‌ఎసీలో జూనియర్ ఆఫీసర్ ట్రైనీ పోస్టులు

తెహ్రీ హైడ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్(టీహెచ్‌డీసీ).. జూనియర్ ఆఫీసర్ ట్రైనీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**మొత్తం పోస్టుల సంఖ్య: 07.**

**అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ(హోటల్ మేనేజ్మెంట్, హాస్పిటాలిటి అండ్ హోటల్ అడ్మిని స్ట్రేషన్, కేటరింగ్ టెక్నాలజీ)లో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి. వయసు: 12.02.2025 నాటికి 27 ఏళ్లు ఉండాలి.

**వేతనం:** నెలకు రూ.29,200 నుంచ 5.1,19,000.

**ఎంపిక విధానం:** కంప్యూటర్ బేస్డ్ రాతపరీక్ష ఆధారంగా ఎంపిక చేస్తారు. ౖ పరీక్ష విధానం: మొత్తం 200 మార్కులకు 200 ప్రశ్నలు ఉంటాయి. తప్పు సమాధా నాలకు నెగిటివ్ మార్కింగ్ ఉంటుంది. ఇం గ్లిష్, హిందీ మాధ్యమాల్లో పరీక్ష జరుగుతుంది. పరీక్ష సమయం మూడు గంటలు. ౖ దరఖాస్తు విధానం: ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఆన్లైన్ దరఖాస్తులకు.. 14.03.2025. 2: https://thdc.co.in

## బెల్‌లో సీనియర్ డిప్యూటీ ఇంజినీర్ ఖాళీలు



భారత ప్రభుత్వరంగ సంస్థ నవరత్న కంపెనీ మచిలిపట్నంలోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ). ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులను కోరుతోంది.

**పోస్టు పేరు: ఖాళీలు**

డిప్యూటీ ఇంజినీర్(ఎలక్ట్రానిక్స్): 08

డిప్యూటీ ఇంజినీర్(మెకానికల్): 12

మొత్తం పోస్టులు సంఖ్య: 20

**అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్/ బీఎస్సీ ఇంజినీరింగ్/ ఏఎంఐఈ/ జీఐఈటీఈ ఉత్తీర్ణత ఉండాలి.

వయోపరిమితి: 01.02.2025 నాటికి జనరల్ అభ్యర్థులకు 28ఏళ్లుబీ ఒబీసీలకు 31ఏళ్లుబీ ఎస్సీ/ ఎస్టీ వారికి 33 ఏళ్లు ఉండాలి.

PGCIL: పీజీసీఐఎల్‌లో ఫీల్డ్ సూపర్‌వైజర్ పోస్టులు

**జీతం:** నెలకు రూ.40,000-రూ.1,40,000.

**ఎంపిక ప్రక్రియ:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా ఎంపిక ఉంటుంది.

**దరఖాస్తు ఫీజు:** జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.472. (ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ ఎక్స్ సర్వీస్‌మెన్ వారికి ఫిజులో మినహాయింపు ఉంటుంది).

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.

దరఖాస్తుకు చివరి తేదీ: 31-03-2025.

## పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో ఖాళీలు

మహారాష్ట్రలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఒప్పంద ప్రాతిపదికన ఖాళీగా ఉన్న ఫీల్డ్ సూపర్‌వైజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను కోరుతోంది. మార్చి 25వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు.

**పోస్టు పేరు-ఖాళీలు**

ఫీల్డ్ సూపర్ వైజర్: 28

ఖాళీల వివరాలు: అన్ రిజర్వ్డ్-13, ఓబీసీ-7, ఎస్సీ-4, ఎస్టీ-2, ఈడబ్ల్యూఎస్-2, ఎక్స్‌సర్వీస్ మెన్-3

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా(ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, పవర్ సిస్టం ఇంజినీరింగ్, పవర్ ఇంజినీరింగ్, సివిల్, మెకానికల్, ఫైర్ టెక్నాలజీ అండ్ సేఫ్టీ)లో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి: 2025 మార్చి 25వ తేదీ నాటికి 29 ఏళు ఉండాలి.

జీతం: నెలకు రూ.23,000 - రూ.1,05,000.

దరఖాస్తు ప్రక్రియ: ఆన్‌లైన్ ద్వారా.

దరఖాస్తు ఫీజు: జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.300, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు ఫీజులో మినహాయింపు ఉంటుంది.

ఎంపిక విధానం: స్క్రీనింగ్ టెస్ట్ ఆధారంగా.

దరఖాస్తు చివరి తేదీ: 25-03-2025.

## ఆసుపత్రుల్లో పోస్టుల భర్తీకి దరఖాస్తులు

కొవ్వూరు, (విశాఖ సమాచారమ్):- ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని సామాజిక, ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాల్లో పలు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయ్యిందని జిల్లా ఆసుప త్రుల సమన్వయాధికారిణి (డీసీహెచ్‌ఎస్) బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఒప్పంద పద్ధతిలో ల్యాబ్ టెక్నీషియన్-1, ఆడియోమెట్రిషియన్-2 పోస్టులు, పొరుగు సేవల విభాగంలో బయోస్టాటి స్టేషన్-1, థియేటర్ అసిస్టెంట్-1, జనరల్ డ్యూటీ అటెం డెంట్-2, ఆఫీస్ సబార్డినేట్-3 ఖాళీలను భర్తీ చేయాల్సి ఉందన్నారు. ఒక ఏడాది కాల ప్రమాణంలో ఈ ఉద్యోగాలు కొనసాగుతాయన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులను 'ఈస్ట్ గోదావరి. ఎన్ఐసి. ఇన్ వెబ్సైట్లో పొందవచ్చన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 13 నుంచి 21వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు కొవ్వూరు లోని ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో ఉన్న తమ కార్యాలయంలో అందించవచ్చన్నారు.

విశాఖ సమాచారమ్
గురువారం 13-3-2025

## అమెరికా పౌరసత్వం చాలా ఖరీదు

అమెరికా పౌరసత్వం ట్రంప్ హయాంలో అంగడి సరుకు అయిపోయింది. ఆ దేశ పౌరసత్వం ఇక డబ్బిచ్చి కొనుక్కో వచ్చు. ఇప్పటిదాకా అమలులో ఉన్న ఇ.బి-5 వీసా బదులు 'గోల్డ్ కార్డ్' వీసా ప్రవేశ పెడ్తున్నట్టు ట్రంప్ ప్రకటించారు. అయిదు మిలియన్ డాలర్లు చెల్లించగలిగే విదేశీయులకు నేరుగా అమెరికా పౌరసత్వం దక్కుతుంది. అంటే మన రూపాయిలో 43,57,26,000 అవుతుంది. ఇప్పటిదాకా అమలులో ఉన్న ఇబి-5 వీసా కింద వలసదార్లు 1,050,000 డాలర్లు పెట్టుబడి పెడ్తే సరిపోయేది. అంటే రూ. 9,15,07,237 చెల్లించ గలిగితే సరిపోయేది. ఇక ముందు కనీసం అయిదు రెట్లు ఎక్కువ చెల్లించాల్సి వస్తుంది. ఇబి-5 వీసా కింద అమెరికాలో పెట్టుబడులు పెట్టి, పౌరసత్వం సంపాదిం చాలనుకునే వారు తాము ప్రారంభించే సంస్థల్లో పది మంది అమెరికన్లకు ఉద్యోగాలు ఇవ్వాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ బాదర బందీ ఉండకపోవచ్చు. ఇంతకు ముందు గ్రీన్ కార్డు మంజూరు అయిన తరవాత కొంతకాలానికి అమెరికా పౌరసత్వం వచ్చేది. ఇప్పుడు అయిదు మిలియన్ డాలర్లు చెల్లిస్తే గ్రీన్ కార్డు ఉన్నవారికి దక్కే సదుపాయాలన్నీ దక్కుతాయి. గోల్డ్ కార్డ్ విధానం వల్ల సంపన్నులు తమ దేశానికి వస్తారని, తద్వారా అమెరికా ఖజానా నిపడం కూడా తమ ఉద్దేశం అని ట్రంప్ నిస్సిగ్గుగా చెప్పేశారు. నైపుణ్యం గల భారతీయ వృత్తి నిపుణులు దీర్ఘ కాలంగా గ్రీన్ కార్డు కోసం వేచి ఉన్నారు. గోల్డ్ కార్డు విధానం ఇలాంటి వారికి ఎంత మాత్రం ఉపయోగపడదు. ఇది ప్రధానంగా అమెరికాలో ప్రవేశించాలనుకునే సంపన్నులను ఆకట్టు కోవడానికి ఉద్దేశించింది. నైపుణ్యం ఉన్న వారికి ఈ నూతన విధానం ఎంత మాత్రం ఉపకరించదు. అమెరికా వెళ్లి పెట్టుబడులు పెట్టాలనుకునే భారతీయులకు ఇది ఇబ్బందికరమైందే. ఎందుకంటే భారీగా డబ్బు చెల్లించి గోల్డ్ కార్డ్ తీసుకోవలసి ఉంటుంది. అంటే డబ్బున్న ఆసాములకే ఇది ఉపకరిస్తుంది. 2024 డిసెంబర్ నాటికి ఉద్యోగాలు కల్పించగలిగే వారి 2,34,000 దరఖాస్తులు అపరిష్కృతంగా మిగిలిపోయాయి. ప్రస్తుతం ఒక్కో దేశానికి 25,620 వీసాలు మాత్రమే ఇవ్వాలన్న నియమం ఉంది. దీనివల్ల అమెరికాలో గ్రీన్ కార్డు కోసం వేచి ఉన్నవారు ఇప్పటికే పది లక్షలకు పైగా ఉన్నారు. నూతన గోల్డ్ కార్డు విధానం ఉపాధి, నైపుణ్యాల కన్నా సంపద వారిని ఆకర్షించడం మీదే ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తుంది. వేచి ఉన్న వారి జాబితా నూతన విధానం ద్వారా తగ్గదు కానీ సంపన్న పెట్టుబడిదార్లు భారీగా సొమ్ము చెల్లించగలిగితే వారికి మార్గం సుగమం అవుతుంది.

గోల్డ్ కార్డ్ విధానం సంపద ఉన్న వారికి, నైపుణ్యం ఉన్న వారికి మధ్య, భారత-అమెరికా సమాజాల మధ్య అంతరం సృష్టించే అవకాశం ఉంది. సమానత్వం, అంతర్జాతీయ సంబంధాల మీద కూడా తీవ్ర ప్రభావం పడొచ్చు. 1990 వ సంవత్సరంలో ప్రవేశ పెట్టిన ఇబి-5 వీసా విధానంలో పది లక్షల డాలర్లు పెట్టుబడి పెడ్తే సరిపోయేది. ఆ పద్ధతిలో గ్రీన్ కార్డ్ సంపాదించిన వారికి కొన్నాళ్ల తరవాత పౌరసత్వం దక్కేది. దీనివల్ల అమెరికన్లకు ఉపాధి అవకాశాలు కూడా ఉండేవి. ఇబి-5 వీసా కింద గ్రామీణ ప్రాంతాలలో, నిరుద్యోగం అత్యంత అధికగా ఉన్న ప్రాంతాలలో ఇబి-5 వీసాకు కొంచెం తక్కువ పెట్టుబడి పెట్టడానికీ అవకాశం ఉండేది. అంటే 8,00,000 డాలర్లు చెల్లిస్తే వీసా దొరికేది. మౌలిక సదుపాయాలు కల్పించే వ్యాపారం చేసే వారికి కూడా ఈ సదుపాయం ఉండేది. ఇబి-5 వీసా విధానం కింద ఏటా 10,000 వీసాలు మాత్రమే జారీ అయ్యేవి. అందులో 3,000 వీసాలు నిరుద్యోగం ఎక్కువగా ఉన్న ప్రాంతంలో పెట్టుబడులు పెట్టగలిగిన వారికి ఇచ్చేవారు. ఏదేమైనా ఇక మీదట తగ్గినా గోల్డ్ కార్డు వీసా చాలా ఖరీదైన వ్యవహారంగా మారిపోవడం మాత్రం ఖాయం.

పంచాంగం

గురువారం 13-3-2025
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, శిశిరరుతువు
ఫాల్గుణ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. చతుర్దశి ప. 10.36 |
| నక్షత్రం | : పూర్వ ఫాల్గుణి పూర్తి |
| వర్జ్యం | : ప. 12.51 ల 2.36 |

## మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫొటోతో సహ ప్రచురిస్తాము.

**మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్**
**vspnews4@gmail.com**
**వాట్సాప్ నంబర్ : 9100986585.**

# బ్రెయిన్ వెళ్లింది...డ్రైయిన్ మిగిలింది

## జీవనయానంలో పెనుమార్పులు



### చెబుతా వినుకో మల్లన్న

ఇటీవల కాలంలో పాశ్చాత్య పోకడలు భారతీయులకు బాగా ఎక్కువ అయ్యాయి.బ్రిటీష్ వారు దేశం విడిచి వెళ్లారు గాని వారి సంస్కృతి మాత్రం మన నరనరాల్లో జీర్ణించుకునేలా చేసి మరీ పోయారు.అలాగే మేధావులు తమ ఉద్యోగం,ఉపాధికోసం దేశం విడిచిపోయారు. విదేశాలకు వెళ్లినవారు మన సంస్కృతిని ప్రచారం చేయాల్సింది పోయి పాశ్చాత్య సంస్కృతి మనదేశంలో తెచ్చారు.ఇక్కడున్నవారు ఆహార అలవాట్ల నుంచి వస్త్రధారణ వరకూ వారిని అనుకరించడం ప్రారంభించారు. పిజ్జాలు, బర్గర్లు, సాండ్విచ్ లను మింగడంతో పాటు మన సాంప్రదాయ వంటలను మర్చిపోయారు.పల్లెలతో సహా ప్రతి చోటా, ఎక్కడ చూసినా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు వెలుస్తున్నాయి.బయట తినడం ఎక్కువ అయింది. పిల్లలు అవన్నీ తిని ఊబకాయులుగా తయారవుతున్నారు. సమాజంలోని ప్రజల వృత్తులు, ప్రవృత్తులు మారి పోయాయి. వారి జీవితాల్లో వేగం పెరిగింది. తమ పనులు తాము చేసుకునే తీరికలేని ఉద్యోగాలు, ఉపాధి లో మునిగి పోయారు. కేవలం డబ్బు సంపాదనే లక్ష్యంగా బతుకుతున్నారు. ఆ పరుగులో తాము ఎటు వెళుతున్నామో గమ్యమేమిటనే విషయం మరచిపోయారు.సుఖం కోసమనే పరుగులో ఆనందం కంటే దుఃఖమే ఎక్కువ కని పిస్తున్నది.కుటుంబ ఆనందం కన్నా వ్యక్తిగత ఆనందానికే విలువ ఇస్తున్నారు.మరి ఈ పరుగు ఏ గమ్యాన్ని చేర్చు తుందో భవిష్యత్తు తేల్చాలి.చీకటివైపు పరుగెత్తు తున్నామనే ధ్యాస లేదు.

ఫాస్ట్ ఫుడ్ కోసం పరుగెత్తి శరీరాన్ని వ్యాధుల పుట్ట చేసు కుంటున్నారు. దీనికితోడు అంటువ్యాధులు క్షణాల్లో దేశాల ఎల్లలు దాటి వస్తున్నాయి. అందుకు కరోనా ఉదాహరణ. ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయంభయంగా బతుకులు వెళ్లదీస్తున్నారు. 30,40 ఏళ్ల క్రితం పిల్లలు,పెద్దలు చద్దన్నం, పెరుగు, ఊరగాయతో తినేవారు.ఇప్పుడు చద్దన్నం తినే వారు లేరు. ఇటీవల రాజమండ్రిలోనో, రావులపాలెం లోనో అను కుంటూ చద్దన్నం కేఫ్ ఎవరో ప్రారంభించారుట. జనాలు ఎగబడి తింటున్నారుట.చద్దన్నం మాట మన పురాణాలలో ఉంది. భాగవతం లో పోతనామాత్యుడు శ్రీకృష్ణుడి చిన్నప్పుడు గోపబాలకులతో ఆల మందులను తోలుకుని అడవికి వెళ్లినపుడు వారు తెచ్చుకున్న చద్ది(పెరుగుతోచద్దన్నం) మామిడికాయ పచ్చడి వేళ్లమధ్య ఉంచుకుని ముద్ద తింటూ మధ్యలో మామిడికాయ పచ్చడి నంజుకుని తినేవారని రాసారు. గోవిందుడు కూడా యశో దమ్మ ఇచ్చిన చద్దన్నం తాను తింటూ తన స్నేహితులకు పెట్టేవాడని,వారి ఎంగిలి కూడా తిన్నారని పోతన భాగవతం లో చెప్పారు.చద్దికి భారత సమాజంలో అంత ప్రాముఖ్యత ఉంది.అలాగే బొబ్బట్లు, చలిమిడి, అరిసెలు, చక్కిడాలు,కారప్పూస వంటివి ఇంట్లో చేయడం మానివేసారు. రెడీమేడ్ గా దొరుకుతున్నాయి. స్వగృహ ఫుడ్స్ పేర ప్రచారం చేసుకుని మరీ అమ్ముతున్నారు.

వస్త్రధారణ విషయంలోనూ పాశ్చాత్య ధోరణులు పెరిగిపోయాయి.ముఖ్యంగా పురుషులు పంచె ధోవతి మర్చిపోయారు. దేవాలయాలకు వెళ్లినప్పుడు వారు నిబంధన పెడితే తప్పని సరిగా ధరిస్తున్నారు. ఆడవారిలో చాలా మందికి చీరె ధరించడం రాదు.ఆచార వ్యవహారాలతో పాటు వివాహబంధం పవిత్రతకు భంగం కలిగిస్తున్నారు. సహజీవనం పేర విష సంస్కృతిని పెంచుతున్నారు.వివాహ బంధం కుటుంబం సంబంధాలను పటిష్టం చేయడానికి బదులు సడలిస్తున్నది.భారతీయ సంస్కృతి లో వివాహబంధానికి ఉన్న ప్రాముఖ్యత మరే దానికీ లేదు.అటువంటి వివాహం బంధాలు ఉమ్మడి కుటుంబ వ్యవస్థను చీల్చి వృష్టి కుటుంబాలు వెలిసెలా చేస్తున్నాయి.కుటుంబమంటే కేవలం తల్లి తండ్రి పిల్లలు అనుకునే స్థాయికి వచ్చారు.వృద్ధులైన తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్చే సంస్కృతి వచ్చింది. తినే తిండిలో,పీల్చే గాలితో,తాగే నీరు, మాట్లాడే మాటలో,ప్రవర్తనలో మార్పులు వచ్చాయి. గతంలో జజారు పంపు నీరు తాగేవారం.నేడు శుద్ధిచేసిన నీరు మాత్రం తాగే రోజులు వచ్చాయి.స్వచ్ఛమైన నీరు దొరకడం గగనమైంది.కేవలం 50 ఏళ్లలో భారతీయ సమాజం పూర్తిగా మార్పు చెందింది.అభివృద్ధిలో ముందున్నా తన సంస్కృతి,సాంప్రదాయాలను నిలబెట్టుకోవడం లో విఫలమైందనే చెప్పాలి.అక్కడక్కడా ఉన్నట్లు కనపడుతున్నా మేజార్టీ ప్రజలు ఆధునిక జీవితమే పరమావధిగా పయనిస్తున్నారు.విదేశాలలో ఉన్న భారతీయులు మాత్రం కొద్దిలో కొద్ది భారతీయ సంస్కృతి నిలబెట్టడంలో వారి ప్రయత్నం చేస్తున్నారు.వారు పండుగలు, ఉత్సవాల్లో ఆనాటి సంప్రదాయాలను తమ ఆటపాటల్లో చూపిస్తున్నారు.

సమాజంలో కులాల,మతాల కుంపట్లు జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి.ఉగ్రదాడులు పెచ్చరిల్లిపోతున్నాయి. అమాయకపు ప్రాణాలు పోతున్నాయి.ఏ సిద్ధాంతాల కోసం తాము పోరాడుతున్నామనే విచక్షణ కోల్పోతున్నారు. కుటుంబాలు,కులాలు,ప్రాంతాలు,భాష,దేశాల మధ్య విభేదాలు రోజురోజుకు పెరిగి అశాంతి పెరిగిపోతున్నది. పెరిగిన సాంకేతికతతో ప్రపంచం కుగ్రామం గా మారుతున్న వేళ ఎక్కడ ఏమి జరిగినా దాని ప్రతిస్పందన భయంకరంగా ఉంటున్నది. ఈ పరిస్థితుల్లో కుటుంబ,సమాజ సంబంధాలను పెంపొందించుకోవడం ద్వారా పరస్పరం సంతోషాన్ని పెంచుకోవాలి.పరస్పర సహకారమే ఆనందమైన జీవనానికి తొలిమెట్టు గా భావించి అటువైపు అడుగులు పడాలి.అలాగే సెలవు దొరకడంతో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు పరిగెత్తడం కాక ఆరోజు కుటుంబసభ్యులు అందరూ సాంప్రదాయ వంటలు చేసుకుని ఆ పాత రుచులతో ఆనందంతో పాటు ఆరోగ్యం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంది. ఆరోగ్యమే మహాభాగ్యము,సమాజం బాగుంటే మనం బాగుంటామనే కనీస బాధ్యత గుర్తెరిగి మసలు కుంటే 'సర్వేజనా సుఖినోభవంతు ' గా అందరూ బాగుంటారు.

(యం.వి.రామారావు, ప్రత్యేక ప్రతినిధి)

# సేవలకు మారుపేరు రోటరీ క్లబ్‌లు

## నేడు ప్రపంచ రోటరాక్ట్ దినోత్సవం




ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రోటరాక్టర్ల కృషిని గౌరవించడం ప్రపంచ రోటరాక్ట్ దినోత్సవ లక్ష్యం. రోటరీ అనేది ప్రపంచంలోని అతిపెద్ద కమ్యూనిటీ వాలంటీర్ల నెట్‌వర్క్‌లలో ఒకటి. ప్రపంచవ్యాప్తంగా రోటరాక్టర్లు అందించే సేవలను గుర్తించి ఏటా మార్చి 13న ప్రపంచ రోటరాక్ట్ దినోత్సవాన్ని జరుపు కుంటారు. రోటరాక్ట్ మొట్టమొదట 1968లో అమెరికాలోని నార్త్ కరోలినాలో స్థాపించారు. అప్పటి నుండి ప్రపంచవ్యాప్తంగా 10,000 కంటే ఎక్కువ క్లబ్‌లలో 2,50,000 కంటే ఎక్కువ మంది సభ్యులతో ప్రపంచ ఉద్యమంగా ఎదిగింది. రోటరాక్ట్ క్లబ్‌లు 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్న యువకులతో రూపొందించారు. వారు సమాజ అవసరాలను తీర్చడానికి, నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయడానిక, అంతర్జాతీయ అవగాహనను పెంపొందించడానికి కలిసి వస్తారు.

**రోటరీ అంటే ఏమిటి?**

రోటరీ అనేది మానవతా సేవలను అందించడానికి, జీవితంలోని అన్ని రంగాలలో నైతిక విలువలను ప్రోత్సహించడానికి, సద్భావన, శాంతిని ప్రోత్సహించడానికి కలిసి పనిచేసే వ్యాపార నాయకులు, నిపుణుల ప్రపంచ నెట్‌వర్క్ . ఫిబ్రవరి 23, 1905న అమెరికా ఇల్లినాయిస్ రాష్ట్రంలోని చికాగోలో స్థాపించిన రోటరీ ప్రపంచవ్యాప్త మొట్టమొదటి సేవా క్లబ్.

**'ప్రపంచవ్యాప్త' రోటరీ**

నేడు రోటరీ క్ దాదాపు ప్రతి దేశంలోనూ ఉంది. దాదాపు 34,000 రోటరీ క్లబ్‌లకు చెందిన సుమారు 12.1418 మిలియన్ల మంది పురుషులు, మహిళలను ఒకచోట చేర్చింది. ప్రపంచ, స్థానిక ప్రాముఖ్యత కలిగిన అంశాలపై దృష్టి సారించే ఫెలోషిప్, ఆసక్తికరమైన, సమాచార కార్యక్రమాలలో పాల్గొనడానికి రోటేరియన్లు వారానికొకసారి సమావేశమవుతారు. రోటేరియన్లు వారి సంఘాలలో మన ప్రపంచ సమాజంలోని ప్రజల జీవితాలను మెరుగుపరిచే విస్తృత శ్రేణి మానవతా, విద్యా సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తారు.

**రోటరీ సభ్యుల విధులు**

రోటరీ సభ్యుల ఏకైక లక్ష్యం, విధి ప్రపంచవ్యాప్తంగా శాంతిని ప్రోత్సహించడం. వ్యాధులపై పోరాటం, పరిశుభ్రమైన నీరు, పారిశుధ్యం, పరిశుభ్రతను అందించడం ఇతర అంతర్లీన విధులు. ఈ సంస్థ తల్లులు, పిల్లలను రక్షించడానికి, వారి విద్యకు మద్దతు ఇవ్వడానికి కూడా తోడ్పడుతుంది. స్థానిక ఆర్థిక వ్యవస్థలను అభివృద్ధి చేయడం, పర్యావరణాన్ని పరిరక్షించడం రోటరాక్టర్ల కొన్ని ఇతర ముఖ్యమైన విధులు.

**భారతదేశంలో..**

భారతదేశంలోని రోటరీ క్లబ్‌ల కార్యకలాపాలు వివిధ రంగాల నుండి ఉద్వేగభరితమైన వ్యక్తులను ఒకచోట చేర్చుతాయి, సానుకూల మార్పును తీసుకురావడానికి ఉమ్మడి నిబద్ధతతో అందరూ ఐక్యంగా ఉంటారు. రోటరీ క్లబ్‌లు భారతదేశ సాంస్కృతిక వస్త్రధారణను ప్రతిబింబించే శక్తివంతమైన సూక్ష్మదర్శిని, సభ్యులలో సొంత భావన, స్నేహాన్ని పెంపొందిస్తాయి. దేశవ్యాప్తంగా కమ్యూనిటీలు ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లను పరిష్కరించడానికి అంకితమైన భారతదేశంలోని రోటరీ క్లబ్‌లు విద్య, ఆరోగ్య సంరక్షణ, పారిశుధ్యం, పర్యావరణ స్థిరత్వం వంటి రంగాలలోని ప్రాజెక్టులకు చురుకుగా సహకరిస్తాయి.

పోలియో రహితానికి సహకారం

2009 నాటికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మొత్తం పోలియో కేసుల్లో 60% కంటే ఎక్కువ భారతదేశంలోనే ఉన్నాయి. ప్రతి సంవత్సరం 172 మిలియన్ల మంది పిల్లలకు రెండుసార్లు టీకాలు వేయవలసి వచ్చింది. భారతదేశంలోని రోటరీ వాలంటీర్లు జాతీయ రోగనిరోధకత దినోత్సవాలను నిర్వహించడానికి, ఆరోగ్య కేంద్రాలను నియమించడానికి, పిల్లలకు చుక్కలు వేయడానికి సహాయం చేశారు. రోటేరియన్లు ఈ ప్రయోజనం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వాల నుండి 6.7 బిలియన డాలర్ల మొత్తాన్ని సేకరించడంలో సహాయపడ్డారు.

భారతదేశం పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందడంలో రోటరీ సహకారం ఎంతైనా ఉంది.

– సుగుణ శేఖర్‌రెడ్డి గుమ్మళ్ల

# మాతృమూర్తి రుణం



ఆదిశంకరాచార్యులవారు సన్యాసాశ్రమం స్వీకరించి తన ఆప్తులందరినీ త్యజించి వేళ్ళే ముందు తల్లి ఆర్యాంబ చాలా బాధపడింది.

"శంకరా, నువ్వు నాకు ఏకైక పుత్రుడువి కదా!

నన్ను వదలి వెళ్ళి పోతున్నావు, ఆఖరి క్షణాల్లో నాకని ఎవరున్నారు ? నాకు దిక్కెవరు" అని దీనంగా ప్రశ్నించింది.

"అమ్మా! ఏ సమయమైనా సరే, నీవు తల్చుకుంటే చాలు నీ ముందు వుంటాను." అన్నాడు శంకరుడు.

భగవత్పాదులు శంకరాచార్యులవారి తల్లికి మరణకాలం సమీపించింది. మూసిన కళ్ళు తెరవలేదు.

"నేను తలచిన వెంటనే వస్తానన్నాడే శంకరుడు" అని మనసులోనే తలుచుకుంటూ వున్నది ఆర్యాంబ. తల్లి తలచుకుంటున్నదన్న విషయం ఆదిశంకరులు గ్రహించారు.వెంటనే శ్రీకృష్ణుని ధ్యానించారు.శ్రీకృష్ణుడు ఏం కావాలని అడిగాడు.

కురుపితామహుడు భీష్మాచార్యునికి మోక్షమిచ్చినట్లుగా నా మాతృమూర్తికి మోక్షం ప్రసాదించమని వేడుకున్నారు శంకరాచార్యులవారు.

అర్యాంబ, తలుచుకుంటే శంకరుడు వస్తానన్నాడే అని తపిస్తున్నప్పుడు అక్కడికి ఎవరో వస్తున్న అలికిడయింది. కళ్ళు కూడా తెరవలేని స్థితిలో వున్న ఆర్యాంబ చటుక్కున లేచి శంకరా! అంటూ , అక్కడికి వచ్చిన ఒక పసిబాలుని గట్టిగా హృదయానికి హత్తుకుంది.బాలుని ఒంటి నిండా ఆభరణాలను గమనించిన ఆర్యాంబ. శంకరుడు సన్యాసి కదా ! యీ ఆభరణాలు ఎలా వచ్చాయని అనుకున్నది.

బరువెక్కిన కనురెప్పలను మెల్లిగా తెరచి చూసింది ఆర్యాంబ. అక్కడ తను అనునిత్యం పూజించే గురువాయూరు శ్రీకృష్ణుడు సాక్షాత్కరించి నిలచివుండడం గమనించింది.

గురువాయూరప్పని చూసిన ఆర్యాంబ మహదానందంతో "అప్పా! నోరు తెరిచి, నీ నామజపం చేసే శక్తి కూడా లేని యీ దీనురాలి ఆఖరిక్షణాలలో నను చూసేందుకు వచ్చావా? కృష్ణా" అని మెల్లిగా గద్గద కంఠంతో పలికింది.శ్రీకృష్ణుడు వెంటనే "నీ పుత్రుని ఆదేశం. రాకుండా వుండగలనా ? అమ్మను చూడకుండా వుండగలనా " అని చిరునవ్వులు చిందిస్తూ అన్నాడు.

అదే సమయానికి శంకరాచార్యులవారు కూడా అక్కడికి వచ్చారు. ఉప్పొంగిన ఆనందంతో ఆ మాతృమూర్తి శంకరునితో " నాయనా ! నా భాగ్యమేమని చెప్పను? నిన్ను పుత్రునిగా పొంది నేను తరించాను. సాక్షాత్తు శ్రీకృష్ణ భగవానుడినే నా ముందు నిలబెట్టావు కదా, శంకరా!" అని

కన్నీళ్ళు కార్చింది . గోపాలుని నేను నిలబెట్టడమేమిటి ? నేను జన్మించినది మొదలు

నీవు నా కోసం పడ్డ శ్రమకు, కష్టాలకు బదులుగా నేనేమీ చేయలేకపోయాను.

సాక్షాత్తు భగవంతుడే మానవ రూపంలో పుట్టినా మాతృ ప్రేమకు సాటిగా, ఎంతటి సేవచేసినా కన్నతల్లి ఋణం అణువంతైనా తీరదు. నేనైనా అంతే. నేను చేయగలిగినదంతా నీ దివ్య చరణాలకు హృదయపూర్వకమైన సాష్టాంగ ప్రమాణం ఒక్కటే "అని మాతృదేవత పాదాలముందు మోకరిల్లారు ఆదిశంకరాచార్యులవారు.

## చరిత్రలో ఈ రోజు (మార్చి 13)

**జననాలు:**

1733: జోసెఫ్ ప్రీస్ట్‌లీ, ఆక్సిజన్‌ను కనిపెట్టిన శాస్త్రవేత్త

1854: కోలాచలం శ్రీనివాసరావు, నాటక రచయిత, న్యాయవాది.

1899: బూర్గుల రామకృష్ణారావు, హైదరాబాదు రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి

1903: యసుటారో కొయిడే 112 సంవత్సరాలు జీవించి అత్యధిక వయసుగల వ్యక్తిగా గిన్నిస్ వరల్డ్ రికార్డులో ఎక్కిన జపాన్ కురువృద్ధుడు

1911: శ్రీనివాస చక్రవర్తి, అభ్యుదయ రచయిత, నాటక విమర్శకులు, నాటక విద్యాలయ ప్రధానాచార్యులు, పత్రికా రచయిత, వ్యాసకర్త, అనువాదకులు

1926: వి.రామచంద్ర రావు, తెలుగు చలనచిత్ర దర్శకుడు ,రచయిత ,నిర్మాత

1937: వల్లంపాటి వెంకటసుబ్బయ్య, సాహితీ విమర్శకుడు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత.

1980: వరుణ్ గాంధీ, భారతీయ జనతా పార్టీ యువనేత

**మరణాలు:**

1901: అమెరికా మాజీ అధ్యక్షుడు బెంజమిన్ హారిసన్.

1955: నేపాల్ రాజుగా పనిచేసిన త్రిభువన్.

1987: బి.ఎ.సుబ్బారావు , తెలుగు చలనచిత్ర దర్శకుడు, నిర్మాత

# ఎన్టీఆర్ కాలనీలో శరవేగంగా రోడ్డు పనులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** జీవీఎంసీ పరిధిలోని 80వ వార్డు పాత 23వ వార్డు ఎన్టీఆర్ కాలనీ ఉన్న శ్రీ నూకంబిక నగర్ లో రోడ్డు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దృష్టికి కూటమి నాయకులు తీసుకొని రాగా సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి తక్షణం రోడ్డు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. దాంతో అధికారులు వెంటనే స్పందించి రోడ్డు పనులు ప్రారంభించారు. ప్రజా సమస్యలు పరిష్కారం విషయంలో కూటమి నాయకులు స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ప్రజా సమస్యలు పరిష్కారం విషయంలో ముందుండి సమస్యలు పరిష్కరిస్తున్నందుకు కూటమి తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం అని కూటమి నాయకులు అన్నారు. కాలనీ ప్రజలు మాట్లాడుతూ ఈరోజు నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకుండా చక్కగా రోడ్లు వేయిస్తున్న కూటమి నాయకులు 80వ వార్డు టిడిపి అధ్యక్షులు బొడ్డేడ జోగినాయుడు,80వ వార్డు జనసేన నాయకులు బుద్ధ శ్రీనివాసరావు 23వ వార్డు టిడిపి అధ్యక్షులు శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ బొడ్డేడ మురళి బిజెపి నాయకులు కొమ్మనపల్లి సన్యాసిరావు ను అభినందిస్తూ కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వాం అని ఇది ప్రజల ప్రభుత్వాం అని అన్నారు. ఈ కార్యక్రమాలలో జనసేన పార్టీ నాయకులు సూరిశెట్టి శ్రీనివాసరావు సూరిశెట్టి శివ పెంటకోట గణేష్ జంగం హేమంత్ కాండ్రేగుల నాగేంద్ర కోరుబిల్లి అప్పారావు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డాదిని అన్నివిధాలా అభివృద్ధి చేస్తా

● ఏసీ కళ్యాణమండపం త్వరితగతిలో పూర్తి చేస్తాం.. ● గోవాడ సుగర్ ఫ్యాక్టరీని పూర్వ వైభవం తెస్తాం.. ● గోవాడ సుగర్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేసేందుకు అనుబంధ పరిశ్రమలు నెలకొల్పుతాం.. ● చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** వడ్డాది ని అన్నివిదాలా అభివృద్ధి చేస్తానని చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు అన్నారు. వడ్డాది వెంకన్న152 వ కల్యాణత్సవాల్లో 2 వ రోజున ఉత్తరాంధ్ర లో ప్రసిద్ధి చెందిన గిరిజంబా గిరి పై కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి ని ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు దర్శించుకున్నారు. వేద ఆశీర్వాదాల మధ్య పూర్ణకుంభంతో ఆలయ ధర్మకర్త దొండా కన్నబాబు కెఎస్ఎన్ కు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రాజు వడ్డాది వెంకన్న 152 వ వార్షిక కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొని పలు హామీలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకన్న కొండ పై ఏసీ కళ్యాణమండపం త్వరితగతిలో పూర్తి చేస్తామన్నారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీని పూర్వ వైభవం తీసుకువస్తామని తెలిపారు.

గోవాడ సుగర్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేసేందుకు అనుబంధ పరిశ్రమలు నెలకొల్పుతామని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట విశాఖ డైరీ డైరెక్టర్, గేదల సత్యనారాయణ, ఎంపీపీ నాగేశ్వరిదేవి, దేవస్థానం ధర్మకర్త దొండా కన్నబాబు, ఈవో శర్మ, వడ్డాది టౌన్ టీడీపీ అధ్యక్షులు దొండా నరేష్, మాజీ జడ్పీటీసీ లు గోకివాడ కోటేశ్వరరావు, వియ్యపు అప్పారావు మాజీ వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావు, ఎంపీటీసీ లు ఫోరమ్ అధ్యక్షులు దేవర అప్పారావు, వివిధ గ్రామాలు కూటమి నాయుకులు తో పాటు మండల బీజేపీ అధ్యక్షులు సీతా నాగరాజు, కార్యదర్శి దొండా నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు, అగ్రవర్ణ పేదల కోసం స్వయం ఉపాధి పథకాలు

## పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):-** జిల్లాలోని దారిద్ర్య రేఖకు దిగువనున్న వెనుకబడిన తరగతులు, అగ్రవర్ణాల్లోని పేదల అభివృద్ధి కొరకు స్వయం ఉపాధి పథకం కింద యూనిట్ల స్థాపన, జెనరిక్ ఫార్మసీల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2024-25 ఆర్థిక సం.రంలో 21 నుంచి 60 ఏళ్ల వయసు ఉండి, దారిద్ర్య రేఖకు దిగువనున్న వెనుకబడిన తరగతులు, అగ్రవర్ణాల్లోని పేదలు (ఈడబ్ల్యూఎస్ - కమ్మ, రెడ్డి, ఈబీసీ, క్షత్రియ, ఆర్య వైశ్య, బ్రాహ్మణ అభివృద్ధి కొరకు స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటుకు, డి-ఫార్మసీ, బి-ఫార్మసీ పూర్తి చేసిన నిరుద్యోగ యువత జెనరిక్ ఫార్మసీల ఏర్పాటుకు 21 నుండి 50 ఏళ్ల మధ్య వయసు ఉన్న కాపు (కాపు, తెలగ, బలిజ, ఒంటరి) కులములు వారికి సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలను అర్హత మేరకు కేటాయించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

వెనుకబడిన తరగతుల స్వయం ఉపాధి పథకంలో భాగంగా స్లాబ్-1, 2, 3 కింద 1221 యూనిట్ల స్థాపనకు లక్ష్యాలు నిర్దేశించినట్లు పేర్కొన్నారు. ఇందులో యూనిట్ విలువ రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షలు ఉంటుందనని, 50 శాతం సబ్సిడీ, 50 శాతం బ్యాంక్ రుణంతో, గరిష్టంగా రూ. 75 వేల నుంచి రూ. 2లక్షలు సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. వెనుకబడిన తరగతుల జెనరిక్ ఫార్మసీల ఏర్పాటు కొరకు యూనిట్ విలువ రూ.8 లక్షలు చొప్పున 25 యూనిట్ల ఏర్పాటుకు లక్ష్యం కాగా, అందులో ఒక్కో యూనిట్ విలువలో రూ.4 లక్షలు సబ్సిడీ, రూ.4 లక్షలు బ్యాంకు రుణం ఉంటుందని, అగ్రవర్ణాల్లోని పేదల స్వయం ఉపాధి పథకాల్లో భాగంగా ఈబీసీ 6 యూనిట్లు, బ్రాహ్మణులకు 5 యూనిట్లు, క్షత్రియ ఒక యూనిట్ వెరసి 12 యూనిట్లను స్థాపించుటకు చర్యలు చేపట్టడమైందని అన్నారు. అదేవిధంగా జెనిరిక్ ఫార్మసీలో ఈబిసి, బ్రాహ్మణులు ఒక్కో యూనిట్ చొప్పున రెండు యూనిట్ల ఏర్పాటుకు మొత్తం రూ.16 లక్షలు కేటాయించడం జరిగిందని వివరించారు. మూడు స్లాబులకు 60 యూనిట్లకు రూ.2 కోట్లు కేటాయించడం జరిగిందని, అర్హులైన అభ్యర్థులు స్థానిక సచివాలయాల్లో లేదా ఇంటర్నెట్ సెంటరు నందు అభ్యర్థి రేషన్ కార్డు లేదా రైస్ కార్డు,ఆధార్ కార్డు, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ పత్రాలతో ఈ నెల 10వ తేదీ నుండి 22వ తేదీ లోగా ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మున్సిపల్ కమీషనర్ ను పని దినాలలో సంప్రదించ వలసిందిగా కలెక్టర్ తెలిపారు.

# జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

## సీపీఎం ప్రజా చైతన్య యాత్రలను జయప్రదం చేయండి



**అచ్యుతాపురం, (విశాఖ సమాచారమ్):-** ప్రజల కోసం సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా స్థానిక సమస్యలపై బుధవారం జగనన్న కాలనీలో నివసిస్తున్న చోడపల్లి, రామన్న పాలెం మోసయ్యపేట, భోగాపురం, చీమలాపల్లి , అచ్యుతా పురం, జంగులూరు, గొర్లి ధర్మవరం,, మార్టూరు గ్రామాల ప్రజలకు ఇచ్చిన జగనన్న కాలనీలో వీధుల్లో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు అడిగి సిపిఎం బృందం తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు చెప్పిన సమస్యలు కాలనీలో రోడ్లు, కాలువలు లేక వీధిలైట్లు సక్రమంగా నిర్వహణ చేయడం లేదని, చోడపల్లి కాలనీలో వాటర్ ట్యాంక్ లేక నీళ్లకు ఇబ్బందులు పడుతున్నామని, వెదరువాడ జగనన్న కొలని లో వారం రోజులుగా నీళ్ల సమస్య ఉందని జగనన్న ఇళ్లకు రూ. 1,80,000 ఇవ్వాల్సి ఉండగా బకాయి బిల్లులు రూ.60000 రావలసి ఉందని చౌడపల్లి పంచాయతీలో కొంతమంది పట్టాలిచ్చి నేటికీ స్థలాలు చూపలేదని తెలియజేయడం జరిగింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు ఇచ్చి పనులు కల్పించాలని,ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్ ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్న పథకాలు రూ 1500, ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి, తల్లికి వందనం లాంటి పథకాలు ఇస్తే బాగుంటుందని, కరెంటు చార్జీలు తగ్గించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం అచ్యుతా పురం కన్వీనర్ ఆర్. రాము మాట్లాడుతూ ప్రజలు తెలియజేసిన సమస్యలపై కార్యచరణ రూపొందించి భవిష్యత్తు పోరాటాలకు ప్రజలను సిద్ధం చేస్తామని వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రీ. అప్పారావు, మండల కమిటీ సభ్యులు అచ్చుతాపురం శాఖ కార్యదర్శి కే. సోమినాయుడు, ఆర్ .లక్ష్మి, కర్రి .రమణ, మోహన్రావు, అప్పారావు, శేషుబాబు ,శ్రీనివాస్, భవాని, నాని తదితరులు పాల్గొన్నారు.

# బోయవాల్మీకులను ఆదివాసీ జాబితాలో చేర్చవద్దు



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):-** పార్లమెంట్ సమావేశంలో తెలంగాణ బిజెపి ఎంపి డికె అరుణ బోయ వాల్మీకులను గిరిజన జాబితాలో చేర్చాలని వ్యాఖ్యానించడాన్ని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చెర్సి ఆదివాసీలకు అన్యాయం చేయ్యవద్దని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర కేంద్ర ప్రభుత్వనికి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు బోయ వాల్మీకులను గిరిజన జాబిలో చేర్చాలని శ్యామల ఆనంద్ మిషన్ వేసిందనీ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారని అప్పుడు ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం కూడ బోయ వాల్మికీలను గిరిజన జాబితాలో చేర్చాలని ఆమోదించింది.బోయవాల్మికి లను గిరిజన జాబితాలో చేర్చేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలను ఆదివాసీ గిరిజన సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది బోయవాల్మికీలను గిరిజన జాబితాలో చేర్చాలని వైసిపి ప్రభుత్వ అయంలో వేసిన శ్యముల్ ఆనంద్ మిషన్కు బోయాలను గిరిజన జాబితలొచెర్సవద్దని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటి పిర్యాదు చేసిందని బోయ వాల్మీకులు గిరిజన జభితలో చేర్సేందుకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కూడ కారం శివాజీ నాయకత్వంలో కమిషన్ వేసి అసెంబ్లీలో తీర్మానించింది బోయ వాల్మికులను గిరిజన జాబితాలో చేర్చేందుకు కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్ర తెలుగుదేశం ప్రతిపక్ష వైసిపి పార్టీలు ఒకే విధానం అమలు చేస్తున్నాయని బోయ వాల్మీకులను గిరిజన జాబితాలో చేర్చొద్దని అదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తుంది రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష షెడ్యూల్ ఏరియాలో గిరిజనేతరులకు ఇల్లులు మంజూరు చేయాలని వ్యాఖ్యానించడాన్ని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర తీవ్రంగా ఖండించారు షెడ్యూల్ ఏరియాలో గిరిజనేతరులకు ఇల్లులు మంజూరు చెయ్యడం అంటే 1/70 చట్టనికి తూట్లు పొడవడమే అవుతుంది షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనే తరులకు ఇల్లులు మంజూరు చెయ్యద్దనీ ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేస్తుంది షెడ్యూల్ ప్రాంతంలో గిరిజ నేతారులకు ఇల్లులు ఎలా మంజూరు చేస్తారని ప్రభుత్వాన్ని గిరిజన సంఘం ప్రశ్నిస్తున్నది

1/70చట్టాన్ని సవరించలని రాష్ట్ర అసెంబ్లీ సభాపతి ప్రకటన వెనకల 1/70 చట్టం తొలగింపులో భాగంగా రంపచోడరం ఏంఎల్యే అసెంబ్లీ సాక్షిగా గిరిజనేతరులకు ఇల్లు మంజూరు చేయాలని వ్యాఖ్యానించారు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం 1/70 చట్టం రక్షణకు అసెంబ్లీలో హామీనివ్వలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పి.బాలదేవ్ మండల నాయకులు కె.జగన్నాధం, కె.బుజ్జీ బాబు పాల్గొన్నారు.

# ఉనికి కోసమే జగన్ పోరుబాట

## కొణతాల వెంకటరావు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఊసరవెల్లి ఎన్ని రంగులు మారుస్తుందో జగన్ మోహన్ రెడ్డి కూడా ఫీజు రియంబర్స్మెంట్ మీద ఒకరోజు ఫీజు పోరు నేడు యువత పోరు రేపు ఏ పోరో తెలియదని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ వైఖరిపై విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి పాలనలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసినట్టుగానే విద్యా వ్యవస్థను సర్వనాశనం చేశారని జగన్ నిరంకుశ మూర?త్వ నిర్ణయాల వల్ల 10 లక్షల మంది బడుగు బలహీనవర్గాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు విద్యకు దూరమయ్యారని వెంకటరావు జగన్ రెడ్డిపై మండిపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇంజనీరింగ్ కాలేజీలు పెట్టినప్పుడు, డిగ్రీ కళాశాలలు, ఇంటర్ కళాశాలకు దారిద్య రేఖ దిగువ ఉన్న బడుగు బలహీన వర్గాల పిల్లలకు నేరుగా కళాశాల యాజమాన్యానికి చెల్లించేవారని, జగన్ రెడ్డి పాలనలో ఫీజు రియంబర్స్మెంట్ తల్లులు ఖాతాలకు వేయడం వల్ల విద్యార్థుల పాలిట శాపంగా మారిందని, విద్యార్థి విద్యార్థులు చదువు పూర్తి అయిన తర్వాత ఉన్నత చదువులకు సర్టిఫికెట్ల కోసం వెళ్ళగా కాలేజీ యాజమాన్యం ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేయడంతో చాలామంది విద్యార్థులు ఉన్నత చదువులు కోల్పోయారని, ఆనాటికి మూడు క్వార్టర్లు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయి పెట్టారని, 2024 ఎన్నికల ముందు బటన్ నొక్కుతానని చెప్పి తమ కాంట్రాక్టులకు బిల్లులు చెల్లించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేశారని వెంకటరావు అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో సుమారు ఏడాదిపాటు విద్యార్థులకు ఫీజులు చెల్లించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంకు వచ్చిన తర్వాత విద్యార్థులు ఫీజు బకాయిలను 788 కోట్లు చెల్లించిందని మిగతా బ్యాలెన్స్ దశలవారీగా చెల్లిస్తామని కాలేజీ యాజమాన్యాలకి స్పష్టం చేశారని, జగన్ ? తన ఉనికిని కాపాడుకోవడానికి పోరుబాట పేరు ఉద్యమాలకు పిలుపు నివ్వడంతో విద్యార్థులు నవ్వుకుంటున్నారని, ఉద్యమంలో ఒక్క విద్యార్థి సంఘం కూడా పాల్గొలేదని, ఇది కేవలం జగన్ రెడ్డి పోరు భరించలేక వైసీపీ శ్రేణులు తగదన్నమ్మ అని రోడ్డు ఎక్కారని వెంకటరావు ఎద్దేవా చేశారు. నేడు విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకొస్తున్నారని, విద్యావ్యవస్థలో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా రాజకీయ నీడలు విద్యార్థులపై పడకుండా సంఘసంస్కర్తల పేరుతో పథకాలకు పేర్లు పెట్టి డొక్కా సీతమ్మ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇలాంటి ప్రముఖుల పేరుతో పథకాలు ప్రవేశ పెట్టడం వల్ల ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారని, అన్నారు, నిరుద్యోగ యువతీ యువకులకు మార్చి నెలలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 16,437 ఉద్యోగాలకు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని శ్రీ భోగలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చర్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో 80 వ డివిజన్ టిడిపి నాయకులు దాడి జగన్నాధరావు పాల్గొనారు.

# అరకులోయలో ఘనంగా వైసీపీ ఆవిర్భావ వేడుకలు

**అరకులోయ, (విశాఖ సమాచారమ్):-** అరకులోయలో నాలుగు రోడ్ల కూడలి వద్ద వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ విషయం సందర్భంగా ఎమ్మెల్యే రేగం మచ్చిలింగం మాట్లాడుతూ వైసిపి ఆవిర్భావన జరిగి నేటికీ 14 వసంతాలు పూర్తిచేసుకుని, నేడు 15వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా వైయస్సార్సీపి అభిమానులకు,కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలు, కులాలు, మతాల సమ్మేళనంతో పార్టీ జెండా రూపకల్పన చేసి ప్రణాళిక బద్ధంగా పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. రాబోయే ఎన్నికలలో మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేస్తూ, సైనికులుగా పనిచేసి,మరల పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుందాం అని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నుంచి ఫీజురీయింబర్సమెంట్ సకాలంలో రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఫీజు బకాయిలు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇచ్చేది లేదని యాజమాన్యాలు విద్యార్థులు ఇబ్బందులు పెడుతున్నారని



వాపోయారు. ఫీజు రియంబర్స్మెంట్,నిరుద్యోగ భృతి, మెడికల్ కాలేజ్ లు ప్రైవేటీకరణ పై కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు, వైయస్సార్సిపీ నాయకులు తరలి వెళ్లి ఏ.ఎస్.ఆర్ జిల్లా కలెక్టర్కి వినతి పత్రాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నారావు గారు యువనేత రేగం చాణక్య గారు మాజీ ఉమ్మడి విశాఖ పట్నం ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కమ్మిడి అశోక్ ఏ.ఎస్.ఆర్ జిల్లా వైసీపీ మేధావి వర్గ అధ్యక్షుడు కిల్లో రాజా రమేష్ బోస్ అరకు నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు గడ్డం నరసింగరావు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోక్సో చట్టంపై అవగాహన సదస్సు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** సమత కళాశాల ఎన్.ఎస్.ఎస్. మరియు డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో పోక్సో చట్టం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం జిల్లా కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. వెంకట శేషమ్మ మాట్లాడుతూ పిల్లలను లైంగిక వేధింపుల నుంచి రక్షించేందుకు రూపొందించిన చట్టమని, దీనిని లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం 2012 అని పిలుస్తారు అని, 18 సంవత్సరాల ఏళ్ల వయస్సు లోపు అందరిని 'పిల్ల ' అని చట్టంలో పరిగణిస్తారని తెలియజేశారు. ఎవరైనా లీగల్ సర్వీస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి ఫోన్ చేయవచ్చు అని తెలియజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ఈ చట్టం కింద లైంగిక వేధింపులు పాల్పడిన వారికి కఠినమైన శిక్షలు ఉంటాయని జైలు శిక్ష, మరణశిక్ష, జరిమానాలు కూడా విధిస్తారని తెలియజేశారు. తరువాత విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ అండ్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ ఎస్. విజయ రవీంద్ర, ఎన్.ఎస్.ఎస్. పి.ఓ.లు డాక్టర్ బి.రాజేష్ కుమార్, జి.రామకృష్ణ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పకడ్బంధీగా పదోతరగతి పరీక్షలు

**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్న పదోతరగతి పరీక్షలకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. ఈ పరీక్షల నిర్వహణపై సమీక్షిస్తూ, ఈ ఏడాది 23,765 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరు కానున్నారని చెప్పారు. వీరిలో 22,930 మంది రెగ్యులర్ విద్యార్థులు, 835 మంది ప్రయివేటు విద్యార్థులు ఉన్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 119 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విడతకు 1124 మంది చొప్పున రెండు విడతలకు 2248 మంది ఇన్విజిలేటర్లను నియమిస్తున్నట్లు చెప్పారు. పర్యవేక్షణకు ఏడు ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతీ సెంటర్కు ఒక ఛీఫ్ సూపరింటిండెంట్ను, ఒక డిపార్ట్మెంట్ అధికారిని నియమించామన్నారు. పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్ అమలవుతుందని, వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సరిపడా లైటింగ్, త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని, ఇన్విజిలేటర్లు సైతం సెల్ఫోన్లు తీసుకురాకూడదని స్పష్టం చేశారు. సమావేశంలో డిఈఓ మాణిక్యంనాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విశాఖలో ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- నగరంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాయంలో బుధవారం ఘనంగా ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు.

ఆ పార్టీ ఆవిర్భవించి14 వసంతాలు పూర్తి చేసుకుని మార్చి 12వ తేదీన 15వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ కురసాల కన్న బాబు గారు, పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, నగర మేయర్ హరి వెంకటకుమారి , నగర మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి , మాజీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, డిప్యూటీ మేయర్ , కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, రాష్ట్ర, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వెంకన్న స్వామి ఆలయంలో అత్యంత ఘనంగా ప్రాకార సేవ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- స్థానిక దేవుని గుమ్మం . శ్రీ వెంకటేశ్వరస్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం లో భాగంగా దేవాలయం ప్రధాన అర్చకులు పులకండం విజయ బాబు గిరిబాబు ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాల తో బేడా మండపం చుట్టూ ఊరేగిస్తూ నలు దిక్కులా కొలువై ఉన్న అష్టదిక్పాలకులను పూజిస్తూ హోమ గుండం నుండి తీసిన అవిశ్సును నైవేద్యాన్ని పానీయం సమర్పించి మంగళ హారతులు ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు కార్య నిర్వాహణాదికారి టి రాజ సులోచన పులకండం ప్రసాద్ పులకండం రాజేష్ ధర్మకర్తలు గోలి మురళి అదిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం 'మీకోసం'

### ఎంపీడీవో శ్రీనివాసరావు



చింతపల్లి, (విశాఖ సమాచారమ్):- జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇకపై ప్రతి సోమవారము "మీకోసం" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి యుఎస్ వి శ్రీనివాసరావు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరగనున్న ఈ కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు ఉంటుందన్నారు. ప్రజా సమస్యలను మండల పరిషత్ కార్యాలయంలోనూ, మండల తహసిల్దార్ కార్యాలయంలోనూ సమస్యలపై అర్జీలు అందజేయవచ్చునని ఆయన అన్నారు.. వాటిని పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## రాజాం మాజీ సర్పంచ్ సత్యనారాయణ మృతి



బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- మండలం లోని రాజాం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నాగు లాపల్లి సత్యనారాయణ మంగళవారం రాత్రి అనా రోగ్యంతో మృతి చెందారు. ప్రముఖ కామ్రేడ్ నేత, ఎర్రవాయి ప్రాంతం లో పేదలు పెన్నిధి, మైదానా ప్రాంతం గిరిజన బడుగు బలహీన వర్గాలు జీవితాల్లో ప్రభుత్వం భూములు పేదలదే అని ఒక ప్రజా ఉద్యమం ద్వారా సుమారు 20 వేల ఎకరాలు ప్రతీ కుటంబం లో వెలుగు నింపిన రాజాం స్థానిక మాజీ సర్పంచ్, మాజీ సర్పంచులు ఫోరమ్ అధ్యక్షులు నాగులాపల్లి సత్యారావు మంగళవారం రాత్రి 11 గంటలకు మృతి చెందారు. గత సంవత్సర కాలం నుండి ఊపిరి తిత్తులు సమస్యలు గుండె, ఆరోగ్య సమస్యలు ద్వారా వైద్య చికిత్స పొందుతున్నారు. అందరితో మాట్లాడుతూ చనిపోయారు. ఆయన ప్రజా ఉద్యమ శ్రీకారం రాజాం నుండే ప్రారంభం అయ్యింది. విప్లవ కవి గద్దర్ సలహాలు, సిరిల్ రెడ్డి, మాజీ హోమ్ మంత్రి మాధవ్ రెడ్డి, తమ్మారెడ్డి భారత్వాజ్ వంగపండు ఇంకా అనేకమంది, మేధావులు కవులు ద్వారా జీవితంలో అలుపు ఎరగని ప్రయాణం చేశారు. ఆయన మరణం మా ప్రాంతం కు తీరని లోటుని సామజిక కార్యకర్త ఆకుల నాగేశ్వరరావు తన సంతపాన్ని తెలియజేస్తూ ఆయన సేవలను గుర్తు చేశారు. రాజాం గ్రామ ప్రజలు, మధర్ థెరిస్సా మహిళా మండలి, నడిపల్లి చిన మారాజు సీనియర్ టీడీపీ నాయుకులు, ఎండపల్లి సత్యారావు, మాజీ సర్పంచ్ మరిసా సతీష్, మాజీ ఎంపీటీసీ మరిసా సత్యారావు తమ సంతపాన్ని తెలియజేశారు.

## ఫీజు రీయంబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి తక్షణం చెల్లించాలి

### కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత పోరు






అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని వైయస్సార కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బూడి ముత్యాల నాయుదు, చోడవరం మాజీ శాసనసభ్యులు జిల్లా పరిశీలకులు కరణంధర్మశ్రీ విమర్శించారు. బుధవారం స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ముందుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ను పార్టీ అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త భరత్ కుమార్, జిల్లా అధ్యక్షులు ముత్యాల నాయుడు ఎగురవేసి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ ఫీజు రీయంబర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించని కారణంగా విద్యార్థులు రోడ్డులు పడ్డారని అన్నారు. తక్షణం ఫీజు బకాయిలు చెల్లించాలని అలాగే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి తక్షణం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని యువత పోరు కార్యక్రమం భరత్ కుమార్ బుడి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో భారీ ఎత్తున జరిగింది. యువత పోరు ర్యాలీ పార్టీ కార్యాలయం నుండి రింగ్ రోడ్డు మీదుగా పట్టణ పురవీధుల్లో సాగి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు నిరుద్యోగ భృతి తక్షణ అమలు చేయాలని ప్లకార్డులను ప్రదర్శించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అధికారికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యురాలు బీశెట్టి సత్యవతి ,మాజీ యలమంచిలి శాసనసభ్యులు ఉప్పలపాటి వెంకటరమణ మూర్తి రాజు , పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు , నర్సీపట్నం మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్, మాజీ శాసనసభ్యులు కంబాల జోగులు ,మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్త ఈర్లె అనురాధ ,మాజీ గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ , మాజీ పార్లమెంట్ పరిశీలకులు శరగడం చిన్నఅప్పలనాయుడు, వైసిపి అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరు దిలీప్ కుమార్, అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, పార్టీ నాయకులు జాజుల రమేష్, వేగి త్రినాధ, కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఆందోళన



అచ్యుతాపురం, (విశాఖ సమాచారమ్):- ఎస్ ఈ జెడ్ పరిధిలో గల రాజరాజేశ్వరి లలిత త్రిపుర సుందరి ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ ఎటువంటి అనుమతులు లేకుండా చట్ట వ్యతిరేకంగా యాజమాన్యం మూసివేసింది. కార్మికులు, ఉద్యోగులు, మహిళలు, ముఠా కార్మికులకు ఇవ్వవలసిన బకాయి వేతనాలు ఫిబ్రవరి 28 నాటికి ఇస్తామని హామీ ఇచ్చారు. నేటికీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పరిశ్రమలో ఉన్న ఉత్పత్తి మెటీరియల్‌ను పరిశ్రమ యాజమాన్యం దొంగచాటుగా తరలిస్తుంది. దీనిని నిరసిస్తూ ఈరోజు లలిత ఫెర్రో టెక్ పరిశ్రమ వద్ద ఆందోళన చేయడం జరిగింది .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము మాట్లాడుతూ జనవరి 23వ తేదీన కరెంట్ బిల్లు కట్టలేదని ఈపిడిసిఎల్ కరెంటు నిలుపుదల చేశారు. అప్పటినుండి కార్మికులు కంపెనీ తెరుస్తారు. జీతాలు వేస్తారు అనే ఆశతో ఉన్నారు యాజమాన్యం కార్మికులకు చట్ట ప్రకారం రావాల్సిన బకాయి వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారు ఇప్పుడు యాజమాన్యం నాకు సంబంధం లేదు అని చెబుతున్నారు ఇది అత్యంత దుర్మార్గం కార్మికులకు ఇవ్వాల్సిన బకాయి జీతాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం, లేబర్ అధికారులు జోక్యం చేసుకొని కార్మికులకు న్యాయం చేయాలని అప్పటివరకు పరిశ్రమలో ఉన్న మెటీరియల్ తరలించవద్దని మెటీరియల్ తరలించాలని వచ్చిన వాహనాలు వెనక్కి పంపించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో లలితా ఫెర్రో కార్మికులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో కౌన్సెలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు

### పాడేరు శాసనసభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు



చింతపల్లి, (విశాఖ సమాచారమ్):- స్థానిక ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక కౌన్సిలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పాడేరు శాసనసభ్యులు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. మంగళవారం స్థానిక ఆసుపత్రిలో, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి ఇందిరా ప్రియాంక అధ్యక్షతన జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రులకు తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లాల్సిన ఉన్నప్పుడు వారికి కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. కౌన్సిలింగ్ నిమిత్తము ప్రత్యేక కేంద్రం సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి ఇందిరా ప్రియాంక ఆదేశించారు.. ఇలా ఉండగా రోగులకు మెరుగైన వైద్యం అందాల్సిన పరిస్థితుల్లో జిల్లా ఆసుపత్రులకు వెళ్లేందుకు నిరాకరిస్తూ ఇక్కడే ఉండిపోయిన సంఘటనలు నేపథ్యం లో ఆయన పై విధంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూష దేవి సర్పంచ్ దురియా పుష్పలత ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సాగిన దేవుడమ్మ, జల్లి హలియా రాణి, కవడం ఈశ్వరరావు , ఆసుపత్రి వైద్యులు ప్రభావతి భారతి, లావణ్య, రుక్మిణి, రమేష్ సాయికృష్ణ, వైద్య సిబ్బంది తో పాటు ల్యాబ్ టెక్నీషియన్ అనిల్, వైఎస్ఆర్సిపి ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే దృష్టికి కార్మికుల సమస్యలు:**

విధి నిర్వహణలో తాము ఎన్నో సమస్యలు గురవుతున్నా నేపథ్యంలో తమ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య కార్మికులు పాడేరు శాసనసభ్యులు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మత్స్య రాస విశ్వేశ్వర రాజు కు వినతిపత్రం అందించారు.. న్యాయమైనవి గా తమ సమస్యల ఉన్నందున వాటి పరిష్కారానికి వెంటనే తగు చర్య లు తీసుకొని న్యాయం చేయాలని కార్మికులు కోరారు.

ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## రోడ్లు నిర్మించాలని గిరిజనుల ఆందోళన



వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- శంకరం పంచాయతీ లోని తాడివలస, గోప్పూరు, రాయి పాలెం, రాజంపేట, వెలగలపాడు, కొత్త వలస, మామిడిపాలెం గిరిజన గ్రామా లకు రోడ్లు సౌకర్యం కల్పించి కొత్తవలస తాడివలస,ఉరక గెడ్డలపై రెండు బ్రిడ్జిలు నిర్మించాలని ఏడు గ్రామాలకు చేందిన వందలాది మంది ఆదివాసీ గిరిజనులు మహిళలు మొకాళ్ళపై నిలబడి చంద్ర బాబు నాయుడు మాగ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించండి!పవన్ కల్యాణ్ బాబు మాగిరిజన గ్రామానికి రోడ్లు సౌకర్యం కల్పించండి! అంటూ పెద్ద ఎత్తున అందోళన చేసి నిరసనులు చేపాట్టారు. వీరికి మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న, మండల కార్యదర్శి ఇరట. నరసింహ మూర్తి, కె భవాని పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ఈగ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని 9 కోట్ల ముప్పై లక్షల రూపాయలుతో రోడ్లు బ్రిడ్జిలు నిర్మి స్తున్నట్లు, నమ్మబలికి ఎన్నికల అయ్యి 9ది నెలలు అవుతున్న కనీసం పట్టించు కోలెదన్నారు.

వర్షం వస్తే గెడ్డలు దాట లేక గర్భిని స్త్రీలు ను బాలింతలను డోలి లు కట్టి మోసుకు వస్తున్నారని తెలిపారు పిల్లలు స్కూలుకు వెళ్ళలాన్న ముసలి వారు ఆసుపత్రికి వెల్లాలాన్న తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని తెలిపారు. గోట్టివాడ నుండి కోత్తవలస వెలగలపాడు గోప్పువూరు తాడి వలస మీదుగా రాయిపాలెం రాజంపేట మీదుగా క్రిష్ణం పాలెం తారురోడ్డు వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తె వందలాది మంది గిరిజనులకు రోడ్డు సౌకర్యం కల్పించవచ్చునని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ ఓక్క గ్రామం ఉన్న రోడ్డు సౌకర్యం కల్పి స్తామని వాగ్దానం నెరవేర లెదన్నారు కూటమి ప్రభుత్వ లోని ,ఎమ్మెల్యే యంపి లు స్థానికులు కావక పోవడం ఇక్కడ గిరిజనులు సమస్యలు తెలియక పోవడం అవగాహనా లేకపోవడం గిరిజను తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు వెంటనే ఈగ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించక పోతే పోరాటం ఉద్రుతం చేస్తామని స్పష్టం చేశారు ఈ కార్య క్రమంలో సోమల నరసింహారావు. జన్ని చిన్నారావు. సోలం సన్యాసమ్మ. సోలం మంగ. గురువుల కృష్ణమూర్తి. సాగరి. ఈశ్వరరావు అధిక సంఖ్యలో అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## మండలం పీసా ఫోరం అధ్యక్షుడిగా లకే రామకృష్ణ

జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- మండలం పీసా ఫోరమ్ అధ్యక్షులుగా కమిటీ అధ్యక్షులు లకే రామకృష్ణ ఎన్నికయ్యారు, ఉపాధ్యక్షులుగా కిల్లో శ్రీను ఎన్నికయ్యారు, సెక్రటరీగా సాగేని బాలకృష్ణ ఎన్నికయ్యారు, జాయింట్ సెక్రటరీగా బోనంగి.సూరిపాడల్ కోశాధికారిగా కొలపరి.లక్ష్మణ్ రావు ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో పీసా ఉపాధ్యక్షులు మరియు కార్యదర్శులు పది ఏడు పంచాయతీల్లో ఉన్నటువంటి సభ్యులు అందరితో ఎన్నికలు నిర్వహించడం జరిగినది మండలంలో ఉన్న అటువంటి సమస్యలపై అలాగే అభివృద్ధిపై పెసా ఫోరమ్ మండల అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడరు అనేక సమస్యలు మంచి నీరు రోడ్డు, న్యూ హౌసింగ్ వైద్యం, విద్యా పలు అంశాల పైన దళారుల వ్యవస్థ మార్కెట్ పైన ఉన్నటువంటి మోసలు పైన ముందుండి నడిపిస్తామని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జి.మాడుగుల మండలం పెసా గ్రామసభ అధ్యక్షులు, కార్యదర్శి లు పాల్గొన్నారు.

## 15న పాడేరులో మెగా జాబ్ మేళా

పాడేరు, (విశాఖ సమాచారమ్):- ఈ నెల 15వ తేదీన పాడేరు పరభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు సంయుక్త కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ తెలిపారు. బుధవారం జెసి చాంబర్ లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన మెగా జాబ్ మేళా పోస్టర్ ను జేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ అత్యంత ప్రతిష్ట గల సుమారు 28 సంస్థలు ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొని వారికి అవసరమైన నిరుద్యోగ అభ్యర్థులను ఎంపిక చేసి వెంటనే వారికి నియామక ఉత్తర్వులు అందజేస్తారని ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18ఏళ్ళు నిండిన పదవ తరగతి ఆ పైన ఉన్నత చదువులు, డిగ్రీ పూర్తీ చేసిన వారు, ఫార్మసీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ పూర్తీ చేసిన నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళాకు హాజరై ఉపాధి పొందాలని జేసి సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు వారి విద్య, నైపుణ్యాల ఆధారంగా రూ. 12 వేలు నుండి రూ. 35 వేలు వరకు వేతనం లభిస్తుందని జెసి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అదికారి డా. పి. రోహిణి, సహాయకులు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ బలోపేతానికి సలహాలివ్వండి

### రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం లేఖ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- భారత రాజ్యాంగ చట్టాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేయడానికి పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులనుండి భారత ఎన్నికల సంఘం సలహాలు, సూచనలు ఆహ్వానిస్తోందని భారత ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటనను కేంద్ర ఎన్నికల సంఘం నుండి జిల్లా ఎన్నికల అధికారులకు పంపినట్లు జిల్లా కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారి విజయ కృష్ణన్ తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి, ప్రధాన ఎన్నికల అధికారి స్థాయిలో పరిష్కారం కాని ఏవైనా సమస్యల కోసం భారత ఎన్నికల సంఘం ఏప్రిల్ 30 నాటికి అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నుండి సలహాలు, సూచనలను కోరిందన్నారు. రాజకీయ పార్టీలకు జారీ చేసిన లేఖలో, ఎన్నికల చట్టాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి, పరస్పరం అనుకూలమైన సమయంలో పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ సభ్యులతో సంభాషణను కూడా కమిషన్ నిర్వహించనున్నట్లు తెలిపిందన్నారు. గత వారం జరిగిన భారత ఎన్నికల సంఘం సమావేశంలో, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులను రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సంభాషణలు నిర్వహించాలని, అటువంటి సమావేశాలలో వచ్చిన ఏవైనా సూచనలను ఇప్పటికే అమలులో ఉన్న చట్టపరమైన చట్రంలో ఖచ్చితంగా పరిష్కరించాలని, 2025 మార్చి 31 నాటికి తీసుకున్న చర్యల నివేదికను కమిషన్ కు సమర్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1950,1951, ఓటర్ల నమోదునియమాలు 1960, ఎన్నికల నిర్వహణ నియమాలు ప్రవర్తన 1961, సుప్రీంకోర్టు ఆదేశాలు, భారత ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు జారీ చేసిన సూచనలు, మాన్యువల్, హ్యాండ్ బుక్ లు ఇసిఐ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయి. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడానికి వికేంద్రీకృత, బలమైన పారదర్శక చట్టపరమైన చట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కమిషన్ రాజకీయ పార్టీలకు రాసిన లేఖలో తెలిపిందన్నారు.

## గోవాడ సుగర్ ఫ్యాక్టరీ సమస్యలపై సీఎంకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి లేఖ



చోడవరం, (విశాఖ సమాచారమ్):- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఈనెల 10న గోవాడ ఫ్యాక్టరీలో పర్యటించి రైతులు, కార్మికులు, ఎం డి తో సమస్యలపై చర్చించారు. ఫ్యాక్టరీ సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు లేఖ వ్రాసారు. ఈ లేఖను ఈరోజు చోడవరం లో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు వి వి శ్రీనివాసరావు, ఆర్ దేముడు నాయుడు, నాగిరెడ్డి సత్యనారాయణ లు విడుదల చేశారు.ఫ్యాక్టరీ క్రషింగ్ ప్రారంభించిన నప్పటినుండి తరచు ఆగిపోవడంతో ఫ్యాక్టరీ కి వచ్చిన చెరుకు ఎండలకు ఎండిపోయి రికవరీ, టన్నేజ్ రాక రైతులు నష్టపోతున్నారు.

రాష్ట్రంలోనే సహకారంగంలో నడుస్తున్న గోవాడ షుగర్ ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రైతులు, కార్మికులు బకాయిలకై , ఆధునికరణకై ప్రభుత్వం తక్షణ సాయంగా 35 కోట్లు, ఆధునీకరణ కై 110 కోట్లు ఇవ్వాలని కోరారు. కేంద్ర మద్దతు ధరతో పాటు రాష్ట్ర సలహా ధర ఇక్కడ అమలు కాకపోవడంతో రైతులు రూ.500/- లు నష్ట పోతున్నారన్నారు. ఈ ఫ్యాక్టరీ లేకపోతే ఈ ప్రాంతంలో రైతులు, కార్మికులు రోడ్డున పడతారన్నారు.

## వీఆర్వో క్షేత్ర సందర్శన తప్పనసరి

జి మడుగుల, (విశాఖ సమాచారమ్):- గ్రామా రెవిన్యూ అధికారి క్షేత్ర సందర్శన తప్పనిసరిగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో సుబ కల్లెక్టర్స్, 22 మండలాల తాహాశీల్దారులు, వి ఆర్ ఒ లు, గ్రామ మరియు మండల సర్వేయర్లతో రెవిన్యూ అధికారులా వారాంతపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ వి ఆర్ ఎస్ లో వచిన్న నివేదికలో గ్రామా రెవిన్యూ అధికారి క్షేత్ర సందర్శనలు చేయటం లేదు అని పేర్కొన్నారు. సర్వే చేయడానికి అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని, నోటీసులు ఇవ్వట్లేదుని పేర్కొన్నారు. తాహాశీల్దారులు తగు భాద్యత వహించి ఫిర్యాదులు వస్తున్నా గ్రామంలో ఎవరు సర్వే చేసారో విచారించి సంబంధిత సిబ్బంది పై క్రమశిక్షణా చర్యలు తిస్కోమని ఆదేశించారు. ఈ నెల ఆఖరి లోగ భూ సరిహద్దుల సర్వే పూర్తి చేయాలని స్పష్టం చేసారు.సర్వే నిర్వహిస్తున్నట్లు ముందుగానే ఆయా గ్రామాలలో గ్రామా సభలు నిర్వహించి 13 నోటిఫికేషన్ జారీ చేయాలని అన్నారు. భూముల రి-సర్వేపై గిరిజనులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా లో 21 గ్రామాలను పైలట్ గ్రామాలుగా తీసుకుని సర్వే చేస్తున్నామన్నారు. భూ రికార్డుల క్రమబద్దీకరణ, వెక్టరైజేషన్ త్వరతగతిన పూర్తి చేయాలని చెప్పారు. అవసరమైన చోట మ్యుటేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. సర్వే పూర్తి చేయక పోతే గ్రామా రెవిన్యూ అధికారి మరియు గ్రామ సర్వేయర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లోపాలు లేకుండా సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. రెవిన్యూ సదసులు ద్వరా 20941 ఫిర్యాదులు వచ్చాయి ఇందులో పరిష్కారం కాగా 3798 పెండింగ్ లో ఉన్నాయి పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ భూమూలా రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. జి ఒ యమ ఎస్ నె%శీ%.30 పక్కగా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా యం జె అభిషేక్ గౌడ, వర్చ్యువల్ లో చింతూరు పి ఒ అపూర్వా భారత్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పాన శ్రీ , డి ఆర్ ఒ కె పద్మలత, సర్వే సహాయ సంచాలకులు కె. దేవేంద్రుడు, వర్చ్యువల్ లో 22 మండలాల తాహాశీల్దారులు, గ్రామా రెవిన్యూ అధికారులు, మండల మరియు గ్రామా సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక సూపర్ రఫేల్ ఆవిష్కరణకు ఫ్రాన్స్ ప్లాన్



ఇంటర్నెట్‌డెస్క్: ఫ్రాన్స్ అత్యాధునిక ఫైటర్ జెట్ ఆవిష్కరణకు రంగం సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం వాడుతున్న రఫేల్ విమానాల్లో అత్యంత శక్తిమంతమైన వెర్షన్ ఎఫ్5ను తీసుకురావాలని భావిస్తోంది. దీనిని సూపర్ రఫేల్ అని కూడా వ్యవహరిస్తారు. గగనతల యుద్ధాన్ని ఇది పూర్తిగా మార్చేస్తుందని ఆ దేశం చెబుతోంది. ఆ విమాన నిర్మాణ సంస్థ డసో సీఈవో ఎరిక్ ట్రాప్పియర్ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. రానున్న నెలల్లో ఫ్రాన్స్ ప్రభుత్వం నుంచి ఈ విమాన నిర్మాణ కాంట్రాక్టు లభించవచ్చని వెల్లడించారు. 2030 నాటికి ఈ జెట్ ఫ్రాన్స్ వాయుసేనలో చేరనుంది.

ఈ విమానాలు స్క్రామ్‌జెట్ హైపర్‌సోనిక్ క్షిపణులను తీసుకెళ్లేట్లు డిజైన్ చేయనున్నారని సమాచారం. న్యూక్లియర్ మిషన్లలో కూడా పాల్గొనేలా అత్యాధునిక కమ్యూనికేషన్లు, రాడార్లు, సెన్సర్లు దీనికి అమర్చనున్నారు. గతేడాది అక్టోబర్‌లో ఎఫ్5 వేరియంట్‌పై పనిమొదలు పెట్టినట్లు ఫ్రాన్స్ రక్షణ మంత్రి ప్రకటించారు.

భారత్ కూడా ఇప్పటికే 36 రఫేల్ యుద్ధ విమానాలను వాయుసేనలో వినియోగిస్తోంది. ఇక నేవీ కోసం 26 యుద్ధ విమానాల కొనుగోలుకు చర్చలు జరుగుతున్నాయి. ఈ కాంట్రాక్టుపై త్వరలోనే సంతకాలు జరగొచ్చని నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె త్రిపాఠి ఇటీవల ఆశాభావం వ్యక్తం చేశారు.

# పైళ్లు దగ్ధం చేయగలరేమో..నిజాల్ని చెరపలేరు

## హెూంమంత్రి వంగలపూడి అనిత



అమరావతి, (విశాఖ సమాచారమ్):- మదనపల్లి ఫైళ్ల దహనం కేసులో మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరుల హస్తం ఉందని హెూంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. సబ్ కలెక్టక్ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగి కీలక ఫైళ్లను దగ్ధం చేసిన కేసులో ఇప్పటికే ఆర్డీవో మురళీ,కొత్త ఆర్డీవో హరిప్రసాద్,జూనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజ్‌పై ప్రాథమిక విచారణ అనంతరం సస్పెండ్ చేసినట్లు స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ నేతృత్వంలో వేగంగా దర్యాప్తు జరుగుతుందన్నారు. శాసనమండలిలో ఎంఎల్సీలు తిరుమలనాయుడు, దువ్వారపు రామారావు, పర్చూరి అశోక్ బాబు అడిగిన ప్రశ్నకు హెూంమంత్రి బదులిచ్చారు. ఇప్పటికే జూనియర్ అసిస్టెంట్ గౌతమ్‌తేజ్ సహా మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరులైన పీఏ తుకారం, మాధవ్ రెడ్డి తదితరులను ఏ1,ఏ2,ఏ3గా పేర్కొంటూ విచారణ జరుగుతుందన్నారు. పాత ఆర్డీవో మురళీ నేతృత్వంలో అసైన్డ్ ల్యాండ్ 79,107 ఎకరాలను ఫ్రీ హెూల్డ్ కింద 22ఏ రికార్డుల నుంచి బయటకి విడుదల చేసినట్లు తెలిపారు. సబ్ కలెక్టర్ స్థాయిలో పునర్విచారణ నేపథ్యంలో 22,523 ఎకరాల భూమి విషయంలో నిబంధనలు అతిక్రమించినట్లు తేలిందన్నారు. దీనిపై ప్రాథమిక నివేదిక వచ్చిందని అధికారిక నివేదిక కూడా రావాల్సి ఉందన్నారు. అగ్ని ప్రమాదం వెనుక దాగి ఉన్న అసలు కుట్రలను కూటమి ప్రభుత్వం బయటపెట్టడం జరిగిందన్నారు. అక్రమంగా భూమిని ఆక్రమించాలనుకుని నిబంధనలను అతిక్రమించిన పెద్దిరెడ్డి అండ్ కో కుట్ర వల్లే అగ్నిప్రమాదం జరిగిందన్నారు. మదనపల్లి ఆర్డీవో ఆఫీస్ లో ఫైళ్లను దగ్ధం చేయగలరేమోగానీ నిజాల్ని చెరపలేరని హెూంమంత్రి అన్నారు. తప్పు చేసిన వారిని, అందుకు సహకరించిన వారిని వదలబోమని, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెూంమంత్రి పేర్కొన్నారు.

2024లో విశాఖపట్నం ఓడరేవుకు కంటైనర్ల ద్వారా భారీ మొత్తంలో మాదకద్రవ్యాలు రావడంపై ఎంఎల్సీలు డాక్టర్ కుంభ రవిబాబు, వరుదు కళ్యాణి, చంద్రగిరి యేసురత్నం శాసనమండలిలో ప్రశ్నించారు. విశాఖపట్నం ఓడరేవుకు కంటైనర్ల ద్వారా భారీమొత్తంలో మాదకద్రవ్యాలు దొరికిన కేసు కూడా సీబీఐ పరిధిలో ఉందని హెూంమంత్రి అనిత సమాధానమిచ్చారు

## కాఫీ పంట యాజమాన్య పద్ధతులపై శిక్షణ

పాడేరు, (విశాఖ సమాచారమ్):- డి గొందురు ల్యాండ్ స్కేప్ పరిధిలో మద్దులబంధ గ్రామంలో ఆర్ వై ఎస్ ఎస్ మరియు సభల్ ప్రాజెక్టులో భాగంగా మండల స్థాయి కాఫీ యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మార్చి ఏప్రిల్ మరియు మే నెలలో కాఫీ తోటల్లో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు క్లుప్తంగా సభల్ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ నాయుడు గారు రైతులకు వివరించారు. ఆర్ వై ఎస్ ఎస్, వాసన్ సంస్థల ఆధ్వర్యంలో 100 మంది ఆదర్శ రైతులను గుర్తించి కాఫీ మోడల్ ప్లాట్ లను తయారు చేయించి వారికి ప్రతి నెల యాజమాన్యం పద్ధతులపై మరియు చీడపీడల యాజమాన్యలపై అవగాహన కార్యక్రమాలు సబల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలియజేశారు.

కాఫీ మరియు మిరియాలు పంటల్లో దిగుబడి పెంచడమే ప్రధాన ధ్యేయంగా ప్రాజెక్టు కృషి చేస్తుందని ఆర్‌వైఎస్ఎస్ ప్రతినిధి రవీంద్ర గారు తెలియజేశారు. కాఫీలో వచ్చు కాండం తొలచు పురుగు ఆకుమచ్చ తెగులు నివారణ చర్యలు వవివరిస్తూ వేసవికాలంలో చేయాల్సిన ఇతర కార్యక్రమాలు అయిన అగ్గి లైన్లు, మల్చింగ్, ఎండు కొమ్మలు తీయుట, ఫ్రెంచ్లు ఏర్పాటు చేయుట వంటి వాటిన గురించి క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా నేర్పించిన కార్యక్రమాలను కాఫీ తోటలో రైతుల చే ప్రత్యేకంగా చేయించి డెమో చూపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సబల్ ప్రాజెక్టు ప్రతినిధులు సత్యనారాయణ, సిబ్బంది ,కాఫీ బోర్డు లైజన్ వర్కర్లు, వివిధ గ్రామాలకు చెందిన కాఫీ రైతులు పాల్గొన్నారు. రైతులు తమ యొక్క అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ ఇటువంటి కార్యక్రమాలు జరపడం వలన తమకు చాలా ఉపయోగం ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## మహీంద్రా చెప్పిన 'తార' కథ



ఇంటర్నెట్ డెస్క్: ఆసక్తికర అంశాలు, స్ఫూర్తిదాయక కథనాలను పంచుకుంటూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటారు ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా . తాజాగా ఆయన యువ స్కేటర్ తారా ప్రసాద్ వీడియోను షేర్ చేశారు. భారత్ కోసం అమెరికా పౌరసత్వాన్ని వదులుకున్న ఆమెపై ప్రశంసలు కురిపించారు. దీంతో ఆమె ఎవరా? అని నెటిజర్లు ఆరా తీస్తున్నారు. ఇంతకీ ఎవరీ తారా ప్రసాద్ ? ఆనంద్ మహీంద్రా ఏం చెప్పారంటే..“ఇటీవల ఓ స్నేహితుడు ఈ వీడియో క్లిప్‌ను పంపేంత వరకు తారా ప్రసాద్ సాధించిన విజయాల గురించి నేను వినలేదు. భారత్‌కు ప్రాతినిధ్యం వహించాలన్న ఆశతో 2019లో అమెరికా పౌరసత్వాన్ని వదులుకుంది. అప్పటి నుంచి మన దేశం తరఫున అంతర్జాతీయ వేదికపై పోటీ పడుతోంది. ఇప్పటివరకు మూడు సార్లు జాతీయ స్కేటింగ్ ఛాంపియన్‌గా నిలిచింది. వెల్‌డన్ తార.. వింటర్ స్పోర్ట్స్‌లో భార త్‌కు గుర్తింపు తెచ్చేలా నువ్వు ముందు వరుసలో ఉంటావని ఆశిస్తున్నా. గత వింటర్ ఒలింపిక్స్‌లో పాల్గొనే అవకాశాన్ని కొద్దిలో కోల్పోయావని తెలిసింది. 2026లో జరిగే శీతాకాల ఒలింపిక్స్‌కు నువ్వు కచ్చితంగా అర్హత సాధిస్తావ్. నీ ప్రదర్శన కోసం మేమంతా ఎదురుచూస్తాం. నీ కల కోసం పరిగెత్తు” అని ఆనంద్ మహీంద్రా రాసుకొచ్చారు. ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.

ఎవరీ తారా ప్రసాద్..

25 ఏళ్ల తారా ప్రసాద్ భారత సంతతికి చెందిన అమ్మాయి. తమిళనాడుకు చెందిన ఆమె తల్లిదండ్రులు కొన్నేళ్ల క్రితమే అమెరికాకు వలస వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. 2000 ఫిబ్రవరి 24న తార అమెరికాలోని ఐయోవాలో జన్మించింది. ఆ తర్వాత ఆ పౌరసత్వాన్ని వదులుకుని భారత్ తరఫున మహిళల సింగిల్స్ స్కేటింగ్ విభాగంలో పోటీ పడుతోంది. ఏడేళ్ల వయసులోనే స్కేటింగ్‌లో శిక్షణ తీసుకుంటున్న ఆమె.. 2020లో సీనియర్ విభాగంలో అంతర్జాతీయ పోటీలకు అరంగేట్రం చేసింది. 2022, 2023, 2025 జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజేతగా నిలిచింది. గతేడాది రెక్జావిక్ ఇంటర్నేషనల్, స్కేట్ సెల్జే గేమ్స్‌లో రజతాలు సాధించి సత్తా చాటింది. వచ్చే ఏడాది జరగబోయే శీతాకాల ఒలింపిక్స్‌కు సన్నద్ధమవుతోంది.

## క్రికెట్‌లోకి రాకముందు సినిమాలో నటించిన వరుణ్



ఇంటర్నెట్ డెస్క్: ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్‌ఇండియా ట్రంప్ కార్డు వరుణ్ చక్రవర్తి గురించే ఇప్పుడు అంతటా చర్చ. తన స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేసి జట్టు విజయాల్లో కీలకంగా నిలిచాడు. అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, కుల్‌దీప్ లాంటి సీనియర్ స్పిన్నర్లున్నా.. తుది జట్టులో వరుణ్‌కు చోటు దక్కిందంటే అతడి సామర్థ్యం ఏంటో అర్థం చేసుకోవచ్చు. అయితే.. ఈ మిస్టరీ స్పిన్నర్ క్రికెట్ కెరీర్ మాత్రం ఆరంభంలో అంత సులువుగా సాగలేదు. అతడి గురించి కొన్ని ఆసక్తికర విషయాలు తెలుసుకుందామా..?

ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శనతో వరుణ్ చక్రవర్తికి టీమ్‌ఇండియా తరఫున ఆడే అవకాశం దక్కింది. అయితే.. అతడు కాస్త భయస్తుడు. 2021 టీ20 ప్రపంచకప్‌లో ఆడుతున్నప్పుడు.. తనకు ఎలాంటి ఫీల్డ్ సెట్ కావాలో కెప్టెన్ విరాట్ కోహ్లీకి చెప్పడానికి కూడా వరుణ్ భయపడినట్లు మాజీ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ వెల్లడించాడు. తనకు ఇచ్చిన ఫీల్డ్ సెట్‌తోనే బౌలింగ్‌ను పూర్తి చేశాడని గుర్తు చేసుకున్నాడు.

ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా క్రికెట్‌లోకి వచ్చిన వరుణ్.. ఆరంభంలో ఉదయం 9 గంటల 5 గంటల వరకు జాబ్ చేసేవాడు. టెన్నిస్‌బాల్‌తో క్రికెట్ ఆడేవాడు. ఐపీఎల్‌లోకి రాకముందు తమిళనాడు ప్రీమియర్ లీగ్‌కు ప్రాతినిధ్యం వహించాడు.

సెలక్షన్ ట్రైమ్‌లో ఆడిన అతడు కొన్నాళ్లు క్రికెట్‌కు విరామం ఇచ్చి ఇతర రంగాల్లోకి వెళ్లేందుకు ప్రయత్నించాడు. చివరికి మళ్లీ క్రికెట్‌నే కెరీర్‌గా ఎంచుకోవాల్సి వచ్చిందని తనే తెలిపాడు. “నేను చెన్నై చెపాక్ స్టేడియంలో చాలా సెలక్షన్ మ్యాచ్‌లు ఆడాను. కానీ, ఒక్కసారి కూడా ఎంపిక కాలేదు. స్కూలింగ్ తర్వాత క్రికెట్ ఆడటం ఆపేశా. ఆర్కిటెక్చర్, మూవీ మేకింగ్.. ఇలా విభిన్నంగా ప్రయత్నించాలని భావించా. చివరికి మళ్లీ క్రికెట్‌నే కెరీర్‌గా ఎంచుకోవాల్సి వచ్చింది. అందుకే, నేను క్రికెట్‌ను వదిలేద్దామనుకున్నా.. ఆటే నన్ను వదలట్లేదని చెబుతా” అని గతంలో వరుణ్ సరదాగా స్పందించాడు.

క్రికెట్‌లోకి రాకముందు ఓ తమిళ సినిమాలో వరుణ్ చక్రవర్తి ఓ చిన్న పాత్రలో నటించాడన్న విషయం మీకు తెలుసా..? అవును విష్ణు విశాల్ హీరోగా నటించిన ‘జీవా’ చిత్రంలో వరుణ్ అతిథి పాత్రలో మెరిశాడు. ఆటను విడిచిపెట్టి కష్టాల్లో ఉన్న క్రికెటర్ జీవితం చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది.

కెరీర్ ఆరంభంలో వరుణ్ యో-యో కష్టాలను ఎదుర్కొన్నాడు. 26 సంవత్సరాల వయసులో అతడు 9-5 జాబ్‌కు వెళ్లేవాడు. దీంతో జిమ్‌కు వెళ్లే సమయం అతడికి దొరికేది కాదు. “క్రికెట్‌లోకి వచ్చిన తర్వాత మొదటి మూడేళ్లు ఫిట్‌నెస్ టెస్టులో ఫెయిల్ అయ్యాను. నీకు రేపు యో-యో టెస్టు ఉందని ఎవరైనా చెబితే.. ఇక ఆరోజు నిద్ర పట్టేది కాదు.. భయాందోళనకు గురయ్యేవాడినని” వరుణ్ ఇటీవల వెల్లడించాడు.

## బొత్సను కలసిన అనకాపల్లి జిల్లా వైసీపీ యూత్ నేత వెంకటేష్



చోడవరం, (విశాఖ సమాచారమ్):- చోడవరం షుగర్ ఫ్యాక్టరీ రైతులకు మద్దతు తెలిపేందుకు వచ్చిన బొత్స సత్యనారాయణ ను అనకాపల్లి జిల్లా యూత్ వింగ్ అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్ కలసి చిరు సత్కారం చేశారు.ఈ సంధర్భంగా బొత్స తదితరులకు గోవాడ షుగర్ ఫ్యాక్టరీ లో చెరుకు రైతులు పడుతున్న సమస్యలు వివరించారు,వైసీపీ తరపున చెరుకు రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కోరినట్లు తెలిపారు

అదే కార్యక్రమం కు విచ్చేసిన అధీప్ రాజ్,బూడి,అమర్నాధ్ తదితరులను సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు.

## చోడవరంలో వైసీపీ ఆవిర్భావ వేడుకలు




చోడవరం, (విశాఖ సమాచారమ్):- మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఆ పార్టీ నాయకులు కార్య కర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద చోడవరం నియోజక వర్గం సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యం లో ఆ పార్టీ నాయకులు తో కలిసి పార్టీ జెండాను ఎగరవేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు మంచిపెట్టి,ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేయస్సుకు ప్రియతమ నేత జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధనకు మనమంతా ఎంతగానో కృషి చేయాలని ఆయన అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికోసం నిరం తరం శ్రమిస్తున్న మన నాయకుడు జగన్మోహన్ రెడ్డికి మనమంతా అండగా నిలవాలని సూచించారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి జెండా రెపరెప లాడాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపుని చ్చారు. ఐక్యతతో పని చేయవలసిన అవసరం ఎంతైనాఉందన్నారు.అధికార ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను విఫలమైంద న్నారు. అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉన్నారని ఆయన తెలియజేశారు. అనంతరం కొత్తూరు జంక్షన్ లో ని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆ పార్టీ నాయకులు ఏడువాక సత్యారావు తదితర నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అలాగే స్వీట్ లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసులమ్మ,బొడ్డేడ సూర్యనారాయణ, పుల్లేటి వెంకటేష్, ఏడువాక సత్యారావు, బొడ్డు శ్రీరామ మూర్తి, ఓరుగంటి నెహ్రూ, మొల్లి సోమనాయుడు, కోనచందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలవస్థలో సచివాలయ భవనం... భయాందోళనలో జనం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):- అనకాపల్లి జోన్ 82 వ వార్డు పరిధిలో విజయరామరాజుపేట అండర్ బ్రిడ్జి వద్ద జీవీఎంసీ కళ్యాణమండపంలో ఉన్న సచివాలయం నెంబర్ 2 లో పలు సమస్యల పై సచివాలయం వచ్చే ప్రజలు పై స్లాబ్ పెచ్చులు విరిగి పడుతున్నాయి. సచివాలయ%శీ% స్లాబ్ శిథిలా వ్యవస్థలో చేరడం తో ఏ క్షణాన ఏ స్లాబ్ పేచ్చు నెత్తిమీద పడుతుందోనని ఉద్యోగస్తులు, నిత్యం సచివాలయం కొచ్చే వార్డు ప్రజలు కూడా ఈ పరిస్థితి చూసి ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా వ్యాక్సిన్ తీసుకోవడానికి చిన్నారులను తీసుకువచ్చే తల్లిదండ్రులు ఈ పరిస్థితులు చూసి భయాందోళన గురవుతున్నారు. వెంటనే అధికారులు, పాలకులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన శిథిలా వ్యవస్థలో ఉన్న సచివాలయం స్లాబ్ కు మరమ్మతులు చేపట్టాలని స్థానిక వార్డు ప్రజలు, వాక్సిన్ కు వచ్చే చిన్నారుల తల్లిదండ్రులు, ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి పోలీసుల నోటీసులు

ప్రకాశం: వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఐదు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి చెవిరెడ్డికి నోటీసులు ఇచ్చారు. 2024 ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ స్థానం నుంచి చెవిరెడ్డి పోటీ చేశారు.

ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఎర్రగొండపాలెంలో మూడు కేసులు, పెద్దారవీడు, దోర్నాలలో ఒక్కొక్క కేసు నమోదయ్యాయి. ఒంగోలు వైసీపీ కార్యాలయంలో చెవిరెడ్డికి పోలీసులు నోటీసులు అందించారు. ఈ కేసుల్లో యర్రగొండపాలెం ఆర్వో శ్రీలేఖను బెదిరించిన కేసు కూడా ఉంది.

# చరిత్రలో రైళ్లూ హైజాక్ అయ్యాయి!

**ఇంటర్నెట్‌డెస్క్:** విమానాల హైజాక్ వార్తలు మనం గతంలో చాలా చూసి ఉంటాం. కానీ, రైళ్ల హైజాక్‌లు చరిత్రలో చాలా అరుదు. గతంలో సినీఫక్కీలో భారత్‌లో కూడా రైలు హైజాక్‌లు జరిగాయి. కాకపోతే విమానాలతో పోలిస్తే మాత్రం ఇవి చాలా అరుదు. 1968-72 మధ్యలో ప్రపంచవ్యాప్తంగా అన్నిరకాలవి కలిపి 305 విమానాలను హైజాక్ చేశారు. ఆ తర్వాత నుంచి క్రమంగా తగ్గుతూ వచ్చాయి. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఐసీ 814 హైజాక్ ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇక 2001 సెప్టెంబర్ 11 ఉగ్రవాదులు అమెరికాలో విమానాలను దారి మళ్లించి.. ఉగ్రదాడికి పాల్పడ్డారు. ఇక సుదీర్ఘ సమయం పాటు నడిచిన రైలు హైజాక్ ఘటన చివరిసారిగా 1977లో చోటుచేసుకొంది. ఈ హైడ్రామా దాదాపు 20 రోజులపాటు కొనసాగింది.



**బందిపోటును విడిపించేందుకు జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్ హైజాక్..**

2013 ఫిబ్రవరిలో జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్‌ను కొందరు బందిపోట్లు హైజాక్ చేశారు. 2001లో వ్యాపారవేత్త జయ్‌చంద్ విద్యా కిడ్నాప్ కేసులో నిందితుడైన ఉపేంద్ర సింగ్ అలియాస్ కబ్రాను విడిపించేందుకు అతడి కుమారుడు ప్రీతమ్ సింగ్ అలియాస్ రాజేష్ మరికొందరితో కలిసి ఈ చర్యకు పాల్పడ్డాడు. 2013 ఫిబ్రవరి6న బిలాస్‌పుర్ జైల్ నుంచి ఉపేంద్రను దుర్గ్ కోర్టుకు తెచ్చారు. విచారణ అనంతరం తిరిగి జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లో వెళుతుంటే ప్రీతమ్ మరికొందరితో కలిసి రైలును దాదాపు 13 కిలోమీటర్ల మేర హైజాక్ చేశాడు. తన తండ్రిని విడిపించుకొని.. ఓ కారును అపహరించి పారిపోయారు. కొన్ని నెలల తర్వాత ఈ ముఠాను అరెస్ట్ చేశారు.

**వందల మంది మావోయిస్టులు విరుచుకుపడి..**

2009లో భువనేశ్వర్-రాజధాని ఎక్స్‌ప్రెస్ కొన్ని గంటలపాటు హైజాక్‌కు గురైంది. ఆ ఏడాది అక్టోబర్ 27వ తేదీన పశ్చిమబెంగాల్‌లోని వెస్ట్‌మిడ్నాపుర్ జిల్లాలో ఝార్‌గ్రామ్ వద్ద వందల మంది మావోయిస్టులు ఈ రైలును అధీనంలోకి తీసుకొన్నారు. తమ నాయకుడు ఛత్రధర్ మహతోను విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు. కానీ, సీఆర్‌పీఎఫ్ దళాలు ఆపరేషన్ చేపట్టడంతో రైలును వదిలి పారిపోయారు.

**12 రోజులపాటు బందీలుగా..**

నెదర్లాండ్స్‌లో 1975 డిసెంబర్ 2న 50 మందితో ప్రయాణిస్తున్న రైలును విజిస్టెర్ అనే ప్రదేశం వద్ద ఏడుగురు మొలుక్కన్ వేర్పాటువాదులు హైజాక్ చేశారు. 12 రోజులపాటు బందీలను తమ అధీనంలో ఉంచుకొన్నారు. ముగ్గురు బందీల ప్రాణాలు తీశారు. అదేసమయంలో మరికొందరు వేర్పాటువాదులు ఆమ్‌స్టర్‌డామ్‌లోని ఇండోనేసియా దౌత్య కార్యాలయంలోకి చొరబడి కొందరిని బందీలుగా చేసుకొన్నారు.

డచ్ ప్రభుత్వం తమకు హామీ ఇచ్చినట్లు రిపబ్లిక్ ఆఫ్ సౌత్ మలుకును ఏర్పాటుచేయాలని హైజాకర్లు డిమాండ్ చేశారు. డిసెంబర్ 14వ తేదీ నాటికి వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారడం.. ప్రజల్లో వ్యతిరేకతను దృష్టిలోపెట్టుకొని హైజాకర్లు లొంగిపోయారు.

**రెండేళ్ల తర్వాత మరోసారి..**

నెదర్లాండ్స్‌లోనే 1977 మే 23వ తేదీన తొమ్మిది మంది మొలక్కన్ వేర్పాటువాదులు డె పుంట్ అనే ప్రదేశం వద్ద ఓ రైలును అధీనంలోకి తీసుకొన్నారు. దానిలో 50 మందిని బందీలుగా చేశారు. తమకు ప్రత్యేక మొలక్కన్ దేశం కావాలని డిమాండ్ చేశారు. ఈ హైజాక్ డ్రామా దాదాపు 20 రోజుల పాటు కొనసాగింది. ఈలోపు 21 మంది బందీలను విడుదల చేశారు. జూన్ 11వ తేదీన డచ్ స్పెషల్ ఫోర్స్ ఈ రైలుపై దాడి చేసి ఆరుగురు హైజాకర్లను కాల్చేసింది. ఈ క్రమంలో ఇద్దరు బందీలు కూడా ప్రాణాలు కోల్పోయారు. అదేరోజు మొలక్కన్ వేర్పాటువాదులు స్కూల్‌లోకి చొరబడి 100 మందిని బందీలుగా చేసుకొన్నారు. కానీ, ఆ తర్వాత లొంగిపోయారు.

**ఆ హైజాక్‌లో 1200 మంది బందిపోట్లు..**

చైనాలో 1923 మే 5న బ్లూ ఎక్స్‌ప్రెస్‌ను 1200 మంది బందిపోట్లు, మాజీ సైనికులు కలిసి పట్టాలు తప్పించారు. ఈ ఘటన లింఛెంగ్ అనే ప్రదేశంలో చోటుచేసుకొంది. వారు ఆ రైలు దోచుకొని పలువురు చైనీయులు, ఒక బ్రిటన్ పౌరుడిని హత్య చేశారు. దాదాపు 300 మందిని బందీలుగా చేసుకొన్నారు. వారిలో 25 మంది పాశ్చాత్య దేశాల వారున్నారు. వీరందరిని కొండల్లో 10 రోజులపాటు నడిపించి తమ స్థావరానికి తీసుకెళ్లారు. బందీల్లో అమెరికా సెనెటర్ నెల్సన్ అల్డ్‌రిచ్ కుమార్తె లూసీ కూడా ఉంది. నాడు 85వేల డాలర్ల నగదు తీసుకొని బందీలను వదిలిపెట్టారు. దీనికి షాంఘై గ్రీన్ గ్యాంగ్ అనే ముఠా నాయకుడు సాయం చేశాడు.

# బీసీసీఐ నిధులిచ్చేది బ్యాంకుల్లో దాచుకునేందుకా?

## రాష్ట్ర సంఘాలపై గావస్కర్ ఫైర్



**ఇంటర్నెట్ డెస్క్:** దేశవాళీ క్రికెట్ వృద్ధి కోసం భారత క్రికెట్ బోర్డు పెద్దఎత్తున నిధులు అందజేస్తోంది. రాష్ట్ర క్రికెట్ సంఘాలకు సబ్సిడీలను ఇస్తోంది. ఫస్ట్ క్లాస్, లిస్ట్ ఎ క్రికెట్‌కు ప్రాధాన్యం ఇవ్వాలనేది బీసీసీఐ ఆలోచన. సెంట్రల్ కాంట్రాక్ట్ క్రికెటర్లు అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడని సమయంలో దేశవాళీలో ఆడాలని ఇప్పటికే బీసీసీఐ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. అందులోభాగంగా పలువురు గత రంజీ ట్రోఫీ మ్యాచ్‌ల్లో ఆడారు. క్రికెట్ అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను కొన్ని రాష్ట్ర సంఘాలు సద్వినియోగం చేసుకోకుండా.. సొమ్మును బ్యాంకుల్లో ఉంచుకొనేందుకు మొగ్గు చూపడం భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్‌కు ఆగ్రహం తెప్పించింది. ఆటగాళ్లకు భత్యాలు చెల్లించడంతో పాటు మైదానాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు.

"బీసీసీఐ నుంచి ప్రతి రాష్ట్ర క్రికెట్ బోర్డుకు భారీగానే నిధులు వస్తున్నాయి. వీటిల్లో ఎక్కువ భాగం రాయితీల రూపంలోనే అందుతున్నాయి. కొన్ని సంఘాలు మాత్రం వాటిని వినియోగించకుండా బ్యాంకుల్లో భద్రంగా ఉంచుకుంటున్నాయి. ఆట మెరుగుదల కోసం ఇచ్చిన వాటిని ఎందుకు వాడుకోవడం లేదు. కాబట్టి.. రంజీ మ్యాచ్‌ల్లో ఆడే టీమ్‌లకు బీసీసీఐ ఇచ్చే ఫీజులను ఇకనుంచి స్టేట్ బోర్డులే భరించగలవని అనుకుంటున్నా" అని గావస్కర్ వ్యాఖ్యానించాడు.

**ముంబయి క్రికెట్ అసోసియేషన్‌లా చేయండి**

"రంజీల్లో ఆడే ప్లేయర్లకు వచ్చే సీజన్ నుంచి మ్యాచ్ ఫీజును పెంచి ఇవ్వాలని బీసీసీఐ నిర్ణయం తీసుకోవడం అభినందనీయం. అయితే, ఐపీఎల్‌కు ఎంపికైన అన్‌క్యాప్డ్ ప్లేయర్ ఆర్జించే దానికి.. దేశవాళీలో టాప్ ప్లేయర్ దక్కించుకొనే మ్యాచ్ ఫీజుల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంటుంది. ఆ లోటును పూరించాలంటే ముంబయి క్రికెట్ అసోసియేషన్‌ను ఇతర రాష్ట్రాల క్రికెట్ సంఘాలు ఫాలో కావాలి. బీసీసీఐ ఇచ్చే భత్యానికి సమానంగా ఆటగాళ్లకు రాష్ట్ర బోర్డులూ ఫీజును ఇవ్వగలిగితే.. డొమిస్టిక్‌లో ఆడే రోజులను బట్టి ప్లేయర్లకు మంచి మొత్తమే దక్కుతుంది. అలా చేయాలంటే బీసీసీఐ ఇచ్చే రాయితీ సొమ్మును సద్వినియోగం చేసుకోవాలి" అని సునీల్ గావస్కర్ వెల్లడించారు.

# వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం



రోజురోజుకీ ఎండలు ముదురుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వృద్ధుల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవటం చాలా ముఖ్యం. వయో వృద్ధుల్లో చెమట అంతగా ఉత్పత్తి కాదు. శరీరంలో ఉష్ణోగ్రతను నియంత్రించే సామర్థ్యమూ తగ్గుతుంది. ఫలితంగా వేడి సంబంధ సమస్యలు తలెత్తే అవకాశం ఎక్కువ. అందువల్ల వృద్ధులను కాపాడుకోవటానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

**తగినంత నీరు:** వేడి సమస్యల నివారణలో ఒంట్లో నీటిశాతం తగ్గకుండా చూసుకోవటం కీలకం. కాబట్టి వృద్ధులను రోజంతా తగినంత నీరు తాగేలా ప్రోత్సహించాలి. దాహం వేయకపోయినా తాగేలా చూడాలి. మొత్తమ్మీద మూత్రం రంగు గాఢంగా మారకుండా చూసుకోవాలి. మద్యం ఒంట్లో నీటిశాతం తగ్గేలా చేస్తుంది. కాబట్టి దీని జోలికి వెళ్లనీయొద్దు. ఒకవేళ అలవాటుంటే పరిమితం చేయాలి.

**బయటకు తక్కువగా:** ఎండ ఎక్కువగా కాసే సమయంలో.. ముఖ్యంగా ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ బయటకు వెళ్లకుండా చూసుకోవాలి. అంతగా అవసరమైతే ఉదయం గానీ సాయంత్రం గానీ బయటకు వెళ్లేలా జాగ్రత్త పడాలి. ఒకవేళ పగటి పూట బయటకు వెళ్తే విధిగా గొడుగు, వెడల్పయిన అంచుల టోపీ, చలువ కళ్లద్దాలు ధరించేలా చూడాలి. చర్మానికి సన్‌స్క్రీన్ లోషన్ రాయాలి.

**ఇంట్లో చల్లదనం:** వేసవిలో వృద్ధుల సంరక్షణకు ఇంట్లో చల్లగా ఉండే వాతావరణం కల్పించాలి. హాలులో, పడకగదిలో ఫ్యాన్లు, కూలర్లు లేదా ఏసీలు ఏర్పాటు చేయాలి. కిటికీలకు, తలుపులకు వట్టివేళ్ల పరదాలైనా వేలాడదీయొచ్చు. వీటిని నీటితో తడిపితే ఇల్లు చల్లగా ఉంటుంది.

**ఆరోగ్యకరమైన ఆహారం:** తేలికగా జీర్ణమయ్యే ఆహారం ఇవ్వాలి. నీటితో కూడిన పుచ్చకాయ, ద్రాక్ష, బత్తాయి, సొరకాయ, బీరకాయ వంటి పండ్లు, కూరగాయలు తినేలా చూసుకోవాలి. ఇవి అవసరమైన పోషకాలను అందిస్తూనే ఒంట్లో నీటిశాతం తగ్గకుండా కాపాడతాయి. వేసవి నిస్త్రాణను తగ్గిస్తాయి. వేసవిలో వృద్ధులకు కొవ్వు ఎక్కువగా ఉండే పదార్థాలు, వేపుళ్లు ఇవ్వకపోవటమే మంచిది. ఇవి ఒంట్లో ఉష్ణోగ్రతను పెంచుతాయి.

**వాతావరణాన్ని తెలుసుకోవాలి:** వాతావరణ సంస్థలు జారీచేసే ఉష్ణోగ్రత వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. వడగాలులు వీచే అవకాశముంటే మరింత జాగ్రత్తగా ఉండాలి. ఇంట్లోకి వేడి గాలి రాకుండా జాగ్రత్త పడాలి. ఇంట్లో ఉన్నా కూడా వేడి గాలి వృద్ధులకు చిక్కులు తెచ్చిపెడుతుంది మరి.

దుస్తుల మీదా శ్రద్ధ: ముదురు రంగుకు బదులు లేత రంగు దుస్తులు ధరించేలా చూడాలి. వదులైనవి, నూలు దుస్తులైతే మరీ మంచిది. ఇవి శరీరం చుట్టూ గాలి ఆడేలా చేయటం ద్వారా చల్లదనం కల్పిస్తాయి. వేడి వాతావరణంలోనూ హాయినిస్తాయి.

హెచ్చరిక సంకేతాలు గమనించాలి: తికమక పడటం, తూలటం, నీరసం, నిస్త్రాణ వంటివి గమనిస్తే వెంటనే అప్రమత్తం కావాలి.

# విద్యార్థుల ఇబ్బందులను ప్రభుత్వం తీరుస్తుంది

## - టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విద్యార్థులను జగన్ ఉద్ధరించినట్లు మాట్లాడుతున్నారని టిడిపి జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి వ్యంగంగా అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు జగన్ పెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను కూటమి ప్రభుత్వం తీర్చుతుందని అన్నారు.

గత ప్రభుత్వంలో ఫీజు రియంబర్స్మెంట్ అందకపోవటంతో 10 లక్షలు మంది విద్యార్థులు ఇబ్బందులుపడ్డారని చెప్పారు విద్యార్థులను మోసం చేసి వైసీపీ యువత పోరు అని అంటుంది అని ఎద్దేవా చేశారు

4 వేల కోట్లు జగన్ బకాయిలు పెట్టి వెళ్లిపోయారు... ఏడు లక్షల మంది పేద విద్యార్థులను జగన్ మోసం చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 789 కోట్లు విడుదల చేసిందని తెలిపారు.

ప్రభుత్వానికి సమయం ఇవ్వకుండా వైసీపీ నాయకులు పోరు అంటున్నారని విమర్శించారు.నాడు నేడు లో ఎన్ని పాఠశాలలు అభివృద్ధి చేశారో వైసీపీ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలు జగన్ కు తగిన బుద్ధి చెప్పినా మార్పు రావడం లేదని అన్నారు.

ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని అభివృద్ధి, సంక్షేమం కు ఉపయోగించుకుంటాము.

తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు అని హెచ్చరించారు.

సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమరశెట్టి శ్రీనివాసరావు , ఉపాధ్యక్షులు గొంపా సత్యనారాయణ, ఉత్తర నియోజకవర్గం టిడిపి నాయకులు వెల్లంకి భరత్ పాల్గొన్నారు.

# రోహిత్ 2027 వన్డే ప్రపంచకప్ ఆడాలి : రికీ పాంటింగ్



**ఇంటర్నెట్ డెస్క్:** తన ఫామ్, భవిష్యత్‌పై వచ్చిన విమర్శలకు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ తో గట్టి సమాధానం ఇచ్చాడు కెప్టెన్ రోహిత్ శర్మ. తాను ఇప్పుడే రిటైర్ కానని స్పష్టంచేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీ అనంతరం హిట్‌మ్యాన్ వన్డేలకు వీడ్కోలు పలుకుతాడని పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే ఆ ఊహాగానాలకు తనే చెక్ పెట్టాడు. మ్యాచ్ విజేతగా నిలిచిన అనంతరం నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కీలక వ్యాఖ్యలు చేశాడు. భవిష్యత్తు ప్రణాళికలు ఏమైనా ఉన్నాయా అని అడిగిన ప్రశ్నకు రోహిత్ నవ్వుతూ సమాధానమిచ్చాడు. తనకు భవిష్యత్తు గురించి ఇప్పుడే ఎలాంటి ప్లాన్‌లు లేవని పేర్కొన్నాడు. తన రిటైర్మెంట్ గురించి ఎలాంటి ప్రచారం చేయొద్దని, వన్డే ఫార్మాట్ నుంచి ఇప్పుడే తాను రిటైర్ కావట్లేదని స్పష్టత ఇచ్చాడు. సుదీర్ఘమైన క్రికెట్ ఆడిన వారికి ఇంకా ఆడాలని ఉంటుందన్నాడు. ఈనేపథ్యంలో అతడు.. వచ్చే 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడతాడా..? అనే దానిపై చర్చ కొనసాగుతోంది. ఈ అంశంపై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ స్పందించాడు.

కెరీర్ ఓ దశకు వచ్చినప్పుడు అందరూ ఎప్పుడు రిటైర్ అవుతారని ఎదురుచూస్తారని పాంటింగ్ పేర్కొన్నాడు. "మీరు బాగా ఆడగలిగినప్పుడు ఇలాంటి ప్రశ్నలు ఎందుకో నాకు తెలియదు. వీటన్నింటినీ రోహిత్ పక్కనపెట్టి.. నేను బాగా ఆడుతున్నాను.. నాకు ఈ జట్టులో ఉండటం ఇష్టం.. నాయకత్వం వహించడం ఇష్టం అని స్పష్టంచేశాడు. అతడి మాటల్లో వచ్చే ప్రపంచకప్ ఆడాలన్న లక్ష్యం కనిపిస్తోంది. గత వన్డే ప్రపంచకప్ కోల్పోయాడు. అందుకే మరొకటి ఆడి జట్టుకు టైటిల్ ఇవ్వాలని అతడి మనసులో ఉందని నేను అనుకుంటున్నాను" అని పాంటింగ్ విశ్లేషించాడు.

ఐసీసీ వైట్ బాల్ ఫార్మాట్‌లో అన్ని ట్రోఫీలను గెలుచుకోవడానికి.. రోహిత్ మరో వన్డే ప్రపంచకప్ ఆడటానికి అర్హుడని పాంటింగ్ అభిప్రాయపడ్డాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో రోహిత్ ఆటతీరు చూసినవారు ఎవరైనా.. అతడి కథ ముగిసిందని అనగలరా..? అని ప్రశ్నించాడు.






# ఐసీసీ ర్యాంకుల్లోనూ దూసుకొచ్చారు



**ఇంటర్నెట్ డెస్క్:** ఐసీసీ ర్యాంకుల్లోనూ ఫైనలిస్ట్‌లు దూసుకెళ్లారు. మరీ ముఖ్యంగా కీలకమైన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ సాధించి జట్టు విజయం సాధించడానికి కారణమైన రోహిత్ శర్మ (756 పాయింట్లు) రెండు స్థానాలను మెరుగుపర్చుకుని టాప్-3లోకి వచ్చాడు. వన్డే బ్యాటర్ల జాబితాలో శుభ్‌మన్ గిల్ (784) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. పాక్ బ్యాటర్ బాబర్ అజామ్ (770) రెండో స్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో తక్కువ స్కోరుకే పరిమితమైన విరాట్ కోహ్లీ (736) ఒక్క ర్యాంక్ దిగజారి ఐదుకు పడిపోయాడు. ఫైనల్‌తో సహా ఇతర మ్యాచుల్లో విలువైన పరుగులు చేసిన కేఎల్ రాహుల్ (638) స్థానం కిందికి పడిపోవడం గమనార్హం. అతడు ప్రస్తుతం 16వ ర్యాంకులో ఉన్నాడు.

**టాప్ -10 బౌలర్లలో ఇద్దరు భారత ఆటగాళ్లు**

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో రాణించిన న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (657) ఏకంగా ఆరు స్థానాలను మెరుగుపర్చుకుని రెండులోకి దూసుకొచ్చాడు.

భారత చైనామన్ బౌలర్ కుల్‌దీప్ యాదవ్ (650) కూడా మూడు స్థానాలు ఎగబాకి మూడో ర్యాంకులో నిలిచాడు. శ్రీలంక స్పిన్నర్ మహీశ్ తీక్షణ (680) అగ్రస్థానంలో ఉన్నాడు. రవీంద్ర జడేజా (616) మూడు స్థానాలను పైకి చేరి పదో ర్యాంక్ సాధించాడు. ఇక వన్డే ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్ర జడేజా ఒక్కడే టాప్ -10లో ఉన్నాడు. అతడు 220 పాయింట్లతో పదో స్థానంలో నిలిచాడు. అఫ్గాన్ ఆటగాడు అజ్మతుల్లా ఒమర్జాయ్ (296)దే అగ్రస్థానం.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Office (Raghunath) : 7013785256, Arilova (D.Venkatesh) : 94937 77390.
Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Anakapalli (M.Krishna Rao) : 63023 75539, Chintapalli (Srinivas) : 94923 40861.
Bheemunipatnam (B.Appalareddy) : 98662 78981, Srikakulam (Ramarao) : 70321 98574, Pithaapuram (staalin) : 94912 23264,

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.